మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తాం : ఎమ్మెల్యే

**మక్తల్, జనవరి 24 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తామని ప్రజలు ఎవరు కూడా ఈ విషయంలో ఆందోళన చెందవద్దని మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మక్తల్ మున్సిపల్ కార్యాలయంతో పాటు యాదవ నగర్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన వార్డు సభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో కొత్తగా ఒక్క రేషన్ కార్డును కూడా జారీ చేయలేదన్నారు. దీంతో సంక్షేమ పథకాలు అందక నిరుపేదలు అనేక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. దీని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నూతనంగా రేషన్ కార్డుల జారీకి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. జాబితాలో పేర్లు లేని వారు ఎవరు కూడా ఆందోళన చెందే అవసరం లేదని, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని, అర్హులు ఉంటే ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల పథకం, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి అర్హులకు పూర్తిస్థాయిలో న్యాయం చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, పట్టణ అధ్యక్షుడు రవికుమార్, నాయకులు కోళ్ల వెంకటేష్, మల్లికార్జున్, గోలపల్లి నారాయణ, కౌన్సిలర్లు చీరాల సత్యనారాయణ, ఆనంపల్లి కొండయ్య, నాయకులు కట్ట వెంకటేష్, గుంతలి శివకుమార్, చీరాల రాంమాధవ్, బోయ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

## పారదర్శక పాలన కోసమే
# ప్రజా పాలన గ్రామసభలు

**అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా**

**అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి : ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి జనవరి 24 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో పారదర్శకవంతమైన ప్రజాపాలనను అందించడమే లక్ష్యంగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన గ్రామసభలను గ్రామ గ్రామాన నిర్వహిస్తుందని ఈ గ్రామసభల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ పథకాల ద్వారా లబ్ధి చేకూరుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలం ఏదుట్ల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. గ్రామాలలోని నిరుపేదలకు పదేళ్లుగా ఒక్క రేషన్‌కార్డు, కానీ ఇండ్లు కానీ ఇవ్వలేదని నేడు నిర్వహించే గ్రామ సభల్లో రేషన్ కార్డుల కోసం ఇందిరమ్మ ఇండ్ల కోసం వేలాదిగా దరఖాస్తులు వస్తున్నాయని తెలిపారు. దరఖాస్తు చేసుకునే ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని ఎవ్వరు కూడా నిరాశ నిస్పృహలకు లోను కావద్దని బరోసా కల్పించారు. అధికారులు సైతం దరఖాస్తు చేసుకునే నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని నిర్లక్ష్యం వహించే అధికారుల పై చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే కార్యక్రమంలో భాగంగా గ్రామాలకు వచ్చే అధికారులకు గ్రామస్తులు సహకరించి ప్రభుత్వ లబ్ధి పొందాలని ఆయన సూచించారు. ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని ప్రజలెవరు ఆత్రుత చెందాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. కార్యక్రమంలో గోపాల్పేట, రేవల్లి, ఏదుల, మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభ కార్యక్రమం సందర్భంగా మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి , హన్వాడ గ్రామ సభకు హాజరైన కలెక్టర్**

**మహబూబ్‌నగర్‌బ్యూరో, జనవరి 24 ప్రభాతవార్త:** అర్హులందరికీ సంక్షేమపథకాలు అందుతాయని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం. నియోజకవర్గంలోని, హన్వాడ మండలంలోని కొత్తపేటలో జరిగిన ప్రజాపాలన గ్రామ సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రైతు భరోసా, రేషన్‌కార్డులు కోసం ప్రతి ఒక్కరి నుంచి అధికారులు దరఖాస్తులు తీసుకొంటారని చెప్పారు. ఏఒక్క పేదవాడు ప్రభుత్వ పథకాలకు దూరం కాకూడదనే ఉద్దేశంతో పలుమార్లు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు, అర్హులైన వారికి రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసాతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందిస్తామని స్పష్టం చేశారు. ఏక కాలంలో ఏ ప్రభుత్వం కూడా చేయనిది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేశామని, మహిళల కోసం ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించామని ఆయన గుర్తుచేశారు. పేదవారికి ఇందిరమ్మ ప్రభుత్వం అండగా నిలబడుతుంది అని, ఈ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి కూడా లాభం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు అర్హులైన అందరికీ అందించడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తు పెట్టుకొనని వారు అర్హులైన వారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డి.అర్.డి.ఓ నర్సింహులు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మక్సూద్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

# బాలికలను కాపాడుకుందాం..

**గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన ఉండాలి**

**ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జి బి.పాపిరెడ్డి**

**మనల్ని మనం తక్కువ చేసుకోవద్దు : ఎస్పీ జానకి**

**మహబూబ్‌నగర్‌బ్యూరో, జనవరి 24 ప్రభాతవార్త:** బాలికలను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి.పాపిరెడ్డి అన్నారు. జాతీయ, రాష్ట్రన్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలమేరకు జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని చైల్డ్ ఫ్రెండ్లీ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని పోలీస్ లైన్ హైస్కూల్‌లో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ బాలల హక్కులు, రక్షణ, సంరక్షణ వంటి అంశాలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. బాలికలకు ఏసమస్య వచ్చినా మొదటగా తల్లికి చెప్పాలని, స్కూల్‌లో టీచర్‌కు చెప్పాలని సూచించారు. గుడ్ టచ్ బాడ్ టచ్‌లపై అవగాహన కలిగి ఉండాలని, ఎవరైనా ఇబ్బంది పెడితే వెంటనే 1098కు ఫోన్‌చేసి చెప్పాలన్నారు. మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు పాజిటివ్ ఆలోచనలను దినచర్యగా అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ స్కూల్లో చదువుతున్నామనే ఆందోళన అవసరం లేదని, మంచి క్వాలిఫైడ్ టీచర్లు ఇక్కడ ఉన్నారని అన్నారు. మేమంతా ఈ స్థాయికి వచ్చామంటే ప్రభుత్వ స్కూల్‌లో చదువుకుంటేనే సాధ్యమైందన్నారు. బాలికల హక్కులు, రక్షణ, సంరక్షణ కోసం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ ఫ్రెండ్లీ కమిటీని ఏర్పాటు చేసినట్లు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి.ఇందిర తెలిపారు. స్కూల్‌లో లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఎవరికి ఏ సమస్య వచ్చిన, ఆపద వచ్చిన కమిటీ సభ్యుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. బాల్యవివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, ఫోక్సో చట్టం, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. బాలిక దినోత్సవం సందర్భంగా విద్యార్థినిలు పాడిన పాటలను ఉద్దేశించి జిల్లా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళుతున్నారని, మనల్ని మనం తక్కువ చేసుకోవద్దని సూచించారు. నేటి సమాజంలో మహిళలు చాలామందికి వెళ్తున్నారని, అందుకు ఉదాహరణ తానేనన్నారు. బలమైన భవిష్యత్తు కోసం ఆలోచించినప్పుడే డిజిటల్ ఇండియా 2025 లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు. ప్రభుత్వం బాలికల భవిష్యత్తు కోసం అనేక కార్యక్రమాలను చేపడుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం మాట్లాడుతూ బాలికల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఏఎంఓ డి.శ్రీనివాస్, బార్ అసోసియేషన్ సెక్రటరీ రామ్‌నాథ్‌గౌడ్, సీనియర్ న్యాయవాది రవికుమార్ యాదవ్, డిసిపిఓ నర్మద, పాఠశాల హెడ్మాస్టర్ జయశ్రీ, చైల్డ్ ఫ్రెండ్లీ కమిటీ సభ్యులు పల్లెమోని యాదయ్య, నాగభూషణం, శివన్న తదితరులు పాల్గొన్నారు. అనంతరం చైల్డ్ ఫ్రెండ్లీ కమిటీ ఆధ్వర్యంలో లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను ప్రారంభించారు.




మాట్లాడుతున్న జిల్లా జడ్జి పాపిరెడ్డి

# అరచేతిలో ప్రాణాలు..

- దుందుభిలో చీకటి దందా దేవుడెరుగు ?
- ఇసుక ట్రాక్టర్ల అతి వేగాన్ని నియంత్రించేది ఎవరు ?
- గ్రామాలలో కునుకు లేకుండా చేస్తున్న ఇసుక ట్రాక్టర్లు
- ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వ్యవసాయ పొలాలకు వెళ్తున్న రైతులు



ఉప్పునుంతల సదగోడు మార్గంలో అతి వేగంగా వెళ్తున్న ఇసుక ట్రాక్టర్లు

**ఉప్పునుంతల, జనవరి 24 ప్రభాతవార్త :** హద్దు మీరిన, సంఘటనలు చోటు చేసుకున్న గ్రామాలలో ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరగకుండా బాధ్యతతో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం కట్టడి చేసేందుకు ఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి కార్యాలయంలో సిబ్బందిని నియమించి బాధ్యతలు అప్పగించారు. కానీ ఉప్పునుంతల మండలంలో అ వ్యవహారం విరుద్ధంగా కొనసాగుతుంది. మండలానికి వ్యవసాయ సాగుకు కొండంత అండగా సాగునీరు అందించే దుందుభి వాగు తిరుమలాపూర్, కొరటికల్, విగ్నేష్ పూర్, సదగోడు, మొల్గర, పెద్దాపూర్ మామిళ్ళపల్లి, దాసర్లపల్లి గ్రామాలకు అనుసరించి ప్రవహిస్తుంది. సాగు, తాగు నీరుకు కొదువ లేకుండా ఉండడంతో పాటు ఇండ్ల నిర్మాణం కోసం దుందుభి వాగు నుంచి ఇసుక తెచ్చుకొని ఇండ్ల నిర్మాణం చేసుకుంటున్నారు. కానీ కొంతమంది మండలంలో దుందుభి వాగును మాఫియా తోడేస్తున్నప్పటికీ ట్రాక్టర్ వాహన చోదకులు అతివేగంగా వెళుతుండడంతో వాటిని కట్టడి చేసేందుకు నియంత్రించే అధికారులే కరువయ్యారు. అదృష్టవశాత్తు ఈ ప్రాంత వాసులు వ్యవసాయ పొలాలకు వెళ్లే ముందు చాలా జాగ్రత్తగా వెళుతుంటారు. అయినప్పటికీ ఆ ట్రాక్టర్ వాహన చోదకులు తీరు చూస్తుంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని వ్యవసాయ పొలాలకు వెళ్తున్నారు. అతివేగం నియంత్రించే దేవుడెరుగు గ్రామాలలో రాత్రి వేళలో నిద్ర లేక కునుకు లేకుండా చేస్తుండడంతో గ్రామాల ప్రజలు తల్లడిపోతున్నారు. ట్రాక్టర్ల అతివేగం వాటి శబ్దానికి దడ భయాందోళనకు గురవుతున్నారు. మండల కేంద్రంలో రోడ్డుకి కూత పేటు దూరాన పోలీస్ స్టేషన్ ఉన్నప్పటికీ ఉపయోగం లేకుండా పోతుంది. ఇదేం సంగతి అని గ్రామాల్లో పర్యటన చేసే నియంత్రించే అధికారుల దృష్టికి తీసుకెళ్తే తమకేం తెలియదు, అంతా పై వారికి ఎరుక అని సమాధానం చెబుతున్నారు. మండల కేంద్రం మీదుగా నిత్యం రాత్రి వేళల్లో భారీ సంఖ్యలో ట్రాక్టర్లు వెళ్తున్న ఎందుకు పట్టించుకోవడంలేదని మండల కేంద్రానికి చెందిన కొంత మంది ప్రశ్నిస్తున్నారు. నియంత్రించే అధికారులు కొంతమంది రాజకీయ నాయకులను, మేధావులను మచ్చిక చేసుకుంటే సరిపోతుందులే అని వారు వ్యవహరిస్తున్నారు. పోస్టింగు కు కోసం రాజకీయ నాయకుల ఇండ్ల చుట్టూ తిరిగి పైరవీలు చేసుకొని బాధ్యతలు చేపట్టిన నెల రోజుల్లోనే వారి ఇష్టాను సారాని కి అంతులేకుండా పోతుంది. దుందుభి వాగు నుంచి వెళ్లే ట్రాక్టర్లు నియంత్రించే వారిని కలవక పోతే వారికి ఉంది సంగతి. భారీ ఎత్తున మాఫియా వద్ద ముడుపులు దండు కొని వ్యవహారం కొనసాగిస్తున్నారని గ్రామాలలో కోడై కుస్తున్నాయి. ఇసుక మాఫియాను ప్రోత్సహించే అంత ఉత్సాహం గ్రామాలలో బెల్ట్ షాపుల వద్ద, నాటుసార సేవించి విచ్చలవిడిగా రోడ్లపై వీరంగం చేస్తుంటే వాటి పట్ల మాత్రం పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు.

**అడ్రస్ లేని పెట్రోలింగ్..**

గతంలో పోలీస్ శాఖ ఉన్నతాధికారుల అదేశాల మేరకు గ్రామాలలో పెట్రోలింగ్ చేసేవారు. ప్రస్తుతం ఎందుకు పెట్రోల్ నిర్వహించడం లేదో పోలీసు ఉన్నతాధికారులు విచారణ జరిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇసుక మాఫియాను ప్రోత్సహిస్తున్న వారి సంగతేంటి ? పోలీసు ఉన్నతాధికారులు సైబర్ నేరగాళ్ల నుంచి జాగ్రత్తలు పాటించాలని అవగాహన సదస్సులు, వివిధ రకాల ప్రచారాలు నిర్వహిస్తున్నారు కానీ, మండలంలో ఇసుక మాఫియాను ప్రోత్సహిస్తూ అడ్డదారి సంపాదనే లక్ష్యంగా తహతహలాడుతున్న ఇసుక మాఫియాను ప్రోత్సహిస్తున్న వారి సంగతేంటో చెప్పాలని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఉప్పునుంతల మండలాన్ని మరీ ఎంచుకొని పోస్టింగ్ తీసుకుని విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని కట్టడి చేసే ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో మండలంలో చర్చనీయాంశంగా మారింది.

**ఎమ్మెల్యేను బదనాం చేస్తున్నారు...**

మండల నాయకులు దుందుభి వాగులో కొనసాగుతున్న ఇసుక దందా కు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కు ఎలాంటి సంబంధం లేకున్నా ఆయనను బదనాం చేస్తున్నారని మండల నాయకులు ఖండిస్తున్నారు. మండలంలో ఇసుక దందను ప్రోత్సహిస్తున్న వారు ఇసుక ట్రాక్టర్ యజమానులు ముడుపులు ఇవ్వకపోతే వారిపై తీవ్రమైన ఒత్తిడి తీసుకురావడం తోనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తే ఫోన్ చేయాల్సి వస్తుందని, దీన్ని ఆసరా చేసుకొని వారి ఇష్టానుసారంగా పనిచేస్తున్నారని మండల నాయకులు ఆరోపిస్తున్నారు. ఇసుక దందా గురించి ప్రశ్నిస్తే మాకేం తెలియదు, ఎమ్మెల్యే నుంచి ఫోన్ వస్తుందని సమాధానం చెబుతున్నట్లు మండల నాయకులు పేర్కొన్నారు.

**అడ్రస్ లేని ఇంటలిజెన్స్ ..**

ఉప్పునుంతల మండలంలో ఇసుక దందాను ప్రోత్సహిస్తున్న వారిపై ఇంటలిజెన్స్ ఏం చేస్తుందని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంత అక్రమ దందా నడుస్తున్న దాన్ని ప్రోత్సహిస్తున్న వారిపై ఇంటలిజెన్స్ అధికారులు ఎందుకు ఆరా తీయడం లేదని మండల ప్రజలు, రైతులు ప్రశ్నిస్తున్నారు. అతి వేగాన్ని నియంత్రించ కుండా వారి దందా కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని ఇప్పటికైనా స్పందించి విచారణ జరిపించాలని మండల ప్రజలు ఏ కరువు పెట్టుకుంటున్నారు. జిల్లా ఎస్పీ స్పందించాలని మండల ప్రజల వినతి... జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి ఉప్పునుంతల మండలంలో జరుగుతున్న వ్యవ హరి శైలి, అక్రమ ఇసుక రవాణా కు ప్రోత్సహిస్తున్న నియంత్రించి అధికారుల పట్ల, నియంత్రించే అధికారులు ఏరకంగా డబ్బులు దండుకుంటున్నారో దానిపై విచారణ జరిపి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# కేటీఆర్ ట్విట్టర్ పోటుగాడు

- 14 నెలల్లో 2.19 లక్షల కోట్ల పెట్టుబడి తెచ్చాం
- గతంలో ఎందుకు తీసుకురాలేదు
- ఇక్కడ దోచుకున్న సొత్తు దాచుకోవడానికి విదేశీ పర్యటనలు
- కల్వకుంట్ల కుటుంబం వల్లే తెలంగాణ విధ్వంసం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 24 ప్రభాతవార్త:** కల్వకుంట్ల కుటుంబంలోని ఆ నలుగురే తెలంగాణ విధ్వంసానికి కారణం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ధ్వజమెత్తారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నిరంగాల్లో చేస్తున్న అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి అర్థం అవుతుందని ముఖ్యమంత్రి, మంత్రివర్గం సభ్యులు, ఎమ్మెల్యేలు ప్రజల మధ్యే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్నారని ఆయన అన్నారు. 11000 గ్రామాల్లో గ్రామ సభలు విజయవంతంగా జరిగినట్లు ఆయన చెప్పారు. దావోస్ పర్యటనలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక లక్ష 78 వేల కోట్ల రూపాయలకు ఒప్పందాలు చేసుకోవడంతో భారతదేశం ఆశ్చర్యపోయిందని, 2018,2023 మధ్య బిఆర్ఎస్ పార్టీ తెచ్చిన పెట్టుబడులు కేవలం 25 వేల కోట్లే అని, అదే 14 నెలల వ్యవధిలో రూ. 2,19,182కోట్ల పెట్టుబడులు రేవంత్ రెడ్డి సారధ్యంలో , తెలంగాణ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. ఇక్కడ దోచుకున్న సొత్తు అక్కడ దాచుకోవడానికి విదేశీ పర్యటనల పేరుతో కేటిఆర్ విదేశీ పర్యటనలు చేశారని ఆరోపించారు. మొదటి సారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం దావోస్ పర్యటనలో రూ. 40 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అప్పుడు కూడా బిఆర్ఎస్ పార్టీ పేయిడ్ చానల్స్ ఎన్నో కథనాలు ప్రసారం చేశాయని ఎద్దేవా చేశాయని, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర కంటే కూడా అధికంగా పెట్టుబడులు మన తెలంగాణ రాష్ట్రానికి వస్తున్నాయని, అందుకు కారణం కూడా లేకపోలేదని నిజాయితీతో కూడుకున్న పాలన, అభివృద్ధి, ప్రజా సంక్షేమం పైన పాలకులకు ఉన్న ఆకాంక్ష వలన మనకు పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి ,ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు 24 గంటలు కష్టపడుతున్నారని, అందుకే పెద్ద మొత్తంలో రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయన్నారు. హైదరాబాద్‌లో ఎంఓయులు చేసుకొంటే ప్రపంచస్థాయిలో మన సత్తా ఎవరికి తెలియదని, ప్రపంచ వేదికపై ఒప్పందాలు చేసుకొంటే ఇన్వెస్టర్లకు నమ్మకం పెరుగుతుందనే విషయం కూడా కేటీఆర్ కు తెలియదా అని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే మన తెలంగాణ బిడ్డలకు 50 వేల ఉద్యోగాలు వస్తాయని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ తెస్తున్నా , స్పోర్ట్స్ యునివర్సిటీ తెస్తున్నా సహించలేకపోతున్నారని మండిపడ్డారు. మన తెలంగాణ బిడ్డలు ఒలింపిక్‌లో పతకాలు సాధించాలంటే హేళన చేస్తున్నారని, అవకాశాలు కల్పిస్తే తెలంగాణ బిడ్డలు ఏదైనా సాధిస్తారని ఆయన స్పష్టం చేశారు. 90 గ్రామాల్లో గ్రామ సభలు విజయవంతం అయ్యాయని, కొన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు రాజకీయాన్ని భ్రష్టు పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, నిజాయితీతో పనిచేసే వారిని మాత్రమే ఈ తెలంగాణ ప్రజలు నమ్ముతారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ సిజె బెనహార్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే 50 సంవత్సరాల వరకు
# తాగునీటి ఏద్దడి ఉండదు

**అబ్కారి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**



తాగునీటి పథకానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి, ఎంపి, ఎమ్మెల్యే

**గద్వాల, జనవరి 24 ప్రభాతవార్త :** గద్వాల మున్సిపల్ పరిధిలో వచ్చే 50 సంవత్సరాల వరకు తాగునీటి సమస్య తలెత్తకుండా అమృత్ 2.0 పథకం కింద చేపట్టే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం గద్వాల పట్టణంలో నది అగ్రహారం ఫిల్టర్ బెడ్ వద్ద అమృత్ 2.0 పథకం ద్వారా మంచి నీటి సరఫరా అభివృద్ధి పనులకు గద్వాల్ స్థానిక శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా.ఆర్.మల్లు రవి, జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్‌తో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారుఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తాగునీటి సమస్యల పరిష్కారానికి అమృత్ 2.0 పథకం అత్యంత ప్రధానమైనదని, గద్వాల్ మునిసిపాలిటీలో తాగునీటి సమస్యల పరిష్కారానికి అమృత్ 2.0 పథకం కింద రూ. 63.25 కోట్ల వ్యయంతో నీటిసరఫరా అభివృద్ధిపథకానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈపథకానికి కేంద్రప్రభుత్వం రూ. 28.75 కోట్లు, రాష్ట్రప్రభుత్వం, మున్సిపల్ సంస్థలు రూ. 34.50 కోట్ల భాగస్వామ్యంతో పనులుచేపట్టడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని -మిగతా4లో..

## గడపగడపకు సంక్షేమ పథకాలు అమలు : ఎమ్మెల్యే జిఎంఆర్

**లబ్ధిదారులు అర్హుల జాబితా లేకుంటే**

**ప్రజా పాలన గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవచ్చు**

**సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ**

**మూసాపేట మండలం జానంపేట్**

**గ్రామసభలలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**మూసాపేట్, జనవరి 24 ప్రభాతవార్త :** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని. దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ఎమ్మెల్యే జిఎంఆర్ స్పష్టం చేశారు. శుక్రవారం మూసాపేట మండలం జానంపేట గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిపరిశీలన నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను, సాగు యోగ్యం కాని భూములను గుర్తించినట్లు తెలిపారు. సాగు యోగ్యమైన భూమి ఉన్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ. 12 వేల చొప్పున రెండు విడతలుగా విడతకు 6000 రూ.లు చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. ఇళ్లు, కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, నాలా, లే అవుట్‌లు, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలకు, గోదాంలకు, మైనింగ్‌కు వినియోగిస్తున్న భూములు, ప్రభుత్వం సేకరించిన భూములు, సాగుకు అనువుగా లేని భూములను సాగు యోగ్యం కాని భూములుగా గుర్తించినట్లు తెలిపారు.. ఈ జాబితా ను గ్రామ సభలో చదివి వినిపించారు. ఇటువంటి జాబితా పై అభ్యంతరాలు ఉంటే తెలుపాలని, అభ్యంతరాలు పరిశీలించడం జరుగుతుందని తెలియజేశారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు జాబితా లో లేని వారు ఆందోళన చెందవద్దని, గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. దరఖాస్తులు పరిశీలించి ప్రభుత్వం ఆదేశాల మేరకు అర్హులు అందరికీ పథకాలు వర్తింప చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా సాగు భూమి లేని -మిగతా4లో..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## మున్సిపల్ సర్వసభ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కౌన్సిలర్లను ఘనంగా సన్మానించిన అలంపూర్ ఎమ్మెల్యే**

**ఇటిక్యాల, జనవరి26 ప్రభాతవార్త :** జనవరి 26తో మున్సిపాలిటీలలోని కౌన్సిలర్ల పదవి కాలం ముగుస్తుండడంతో శుక్రవారం అలంపూర్ మున్సిపల్ కౌన్సిలర్లు సర్వసభ సమావేశం ఏర్పాటు చేసుకోగా అలంపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు హాజరై పట్టణంలోని పలు సమస్యలపై అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ పాలకమండలి సభ్యులను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు పట్టణాన్ని ప్రగతి పథంలో నడిపించి స్వచ్ఛభారత్ అవార్డు సాధించిన ఘనత పాలకమండలి సభ్యులకు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ, వైస్ చైర్మన్ శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఇంతియాజ్, సుదర్శన్ గౌడ్, పుష్పలత, లక్ష్మిదేవమ్మ, షాకినమి, విజయలక్ష్మి ,సుష్మ, సరోజమ్మ, అధికారులు తదితరులు పాల్గొన్నారు..


సన్మానించిన అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు

## మండల కేంద్రంగా ప్రకటించాలని సంతకాల సేకరణ

**ఉప్పునుంతల, జనవరి 24 ప్రభాతవార్త:** మండలంలోని వెల్టూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని ఉప్పునుంతలకు తూర్పు గ్రామాల ప్రజలు సంతకాల సేకరణ చేపట్టారు. 14 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలు వెల్టూరు మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సంతకాలు చేపట్టారు. సంతకాల సేకరణ పూర్తి కాగానే వెల్టూరు కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ చేసిన సంతకాల పత్రాలను శుక్రవారం మండలంలోని వెల్టూరు గ్రామంలో వెల్టూరు మండల కేంద్రంగా ప్రతిపాదన సమన్వయ కర్త రెడ్డి రెడ్డి రంగా రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా 14 గ్రామ పంచాయతీల నుంచి సేకరించిన సంతకాల సేకరణ నివేదికను అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పించినట్లు ప్రతిపాదన సమన్వయకర్త వెల్టూర్ మాజీ ఎంపిటిసి రెడ్డి రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. సంతకాల సేకరణ పథకం అందజేసిన వారిలో ప్రతిపాదన ఉద్యమ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడసాని విజయేందర్ రెడ్డి, అయ్యవారిపల్లి నరేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శేఖర్ రెడ్డి లు ఉన్నారు.


పత్రాలను స్వీకరిస్తున్న కన్వీనర్ రంగారెడ్డి

## ఖిల్లాలో ఘనంగా కర్పూరి ఠాకూర్ జయంతి

**ఖిల్లాఘణపురం జనవరి 24 ప్రభాతవార్త :** బీహార్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాయి బ్రాహ్మణ సామాజిక నాయకుడు కర్పూరి ఠాగూర్ 101 వ జయంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గంలో అత్యధికంగా వెనుకబాటు కులంలో పుట్టిన కర్పూరి ఠాకూర్ భారతరత్న పొందిన నాయి బ్రాహ్మణ కులస్తుడు కావడం గర్వించదగ్గ విషయమని తెలియాడారు. ఆయన దేశానికి ముఖ్యమంత్రిగా అందించిన సేవలు బీసీ రిజర్వేషన్ మహిళా రిజర్వేషన్, మద్యపాన నిషేధం తో పాటు హాలో కీలకమైన చట్టాలను తీసుకువచ్చారని చెప్పారు. నాయి బ్రాహ్మణులకు రాజకీయంగా అన్ని దేవాలయాల్లోని పాలకమండలిలో నామినేటెడ్ పదవులు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు మునగాళ్ల బాబు, బుచ్చిబాబు గౌడ్, విక్రం శివశంకర్ ,నర్సింలు ,నాయి బ్రాహ్మణ కుల సంఘ పెద్దలు పాల్గొన్నారు.



ఠాగూర్ చిత్రపటానికి పూలదండ వేసిన దృశ్యం

## పాలెంలో క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు

**బిజినేపల్లి, జనవరి 24 ప్రభాతవార్త :** టీబీ ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా పాలెం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద క్షయ వ్యాధి రోగులకు శుక్రవారం అవగాహన కల్పించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ క్షయ వ్యాధి భయంకరమైన వ్యాధి అని, దగ్గినప్పుడు ఇదిఒకరి నుండి ఒకరికి తుంపర్ల ద్వారాసోకుతుందన్నారు. టీబీ వ్యాధి శరీరంలో వెంట్రుకలు, గోర్లు తప్ప అన్ని భాగాలకు వస్తుందని, టిబి ఉన్న వ్యక్తులతో చేయి కలపడం వల్ల రాదని, అని అలాగే లింగ భేదము, అన్ని వయసుల వారికి, ధనిక బీద అని వ్యత్యాసం లేకుండా అందరికీ సోకుతుందని అన్నారు. కేవలం దగ్గు ఉన్నంత మాత్రాన అది టీబి కాదనీ, టీబీ లక్షణాలు రక్తం పడడం, రాత్రిపూట జ్వరము విడిచి విడిచి రావడం, చాతిలో నొప్పిఅలసట, ఆయాసము రాత్రిపూట చెమటలు పట్టడం బరువు, తగ్గడం అలాగే శారీరక ఆరోగ్యంలో మార్పులు ఉంటాయన్నారు. అనుమానిత రోగుల నుండి 20 మందికి తెమడ పరీక్షలకు శాంపుల్స్ సేకరించి జిల్లాకేంద్రంలోని ల్యాబ్ పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది బాదం రాజేశ్వర్, శ్రీనివాసులు హెల్త్ అసిస్టెంట్ కే. గోవర్ధన్, గజవర్ధనమ్మ, మల్లిక, ఆశాకార్యకర్తలు షమీం, జయమ్మ, విజయ లీల, పార్వతి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


పాలెంలో క్షయ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

## శ్రీకృష్ణ విగ్రహాల ప్రతిష్టకు విరాళాలు

**కొత్తకోట జనవరి 24 ప్రభాతవార్త :** కొత్తకోట మండల పరిధిలోగల కానయపల్లి గ్రామ శివారులో గల వెలిసిన శ్రీకృష్ణ ఆలయ నిర్మాణంతో పాటు నూతనంగా విగ్రహాల ప్రతిష్టకు కొత్తకోట మాజీ సర్పంచ్ సాక బాల నారాయణ తోపాటు ఆయన సోదరులు సాక వెంకటయ్య, సాక నరసింహులు, సాక రాములు ,మూడు లక్షల 35 వేల రూపాయలు విరాళాలు అందజేశారు. అదేవిధంగా కొత్తకోట పబ్లిక్ స్కూల్ అధినేత ఎద్దుల రాజ వర్ధన్ రెడ్డి 1, 50,000 రూపాయలు విరాళాలు అందజేశారు. అదేవిధంగా పోతులపల్లి నాగేష్‌సాగర్ 21000 వెంకటాచారి 10.116 విరాళాలు అందజేశారు. వచ్చే నెల 13,14,15 తేదీల్లో శ్రీకృష్ణ ఆలయంలో విగ్రహాల ఆవిష్కరణతో పాటు ధ్వజ స్తంభం శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేస్తున్నారు. ఈకార్యక్రమంలో తిమ్మన్నయాదవ్, బాలకొండయ్య, సత్యం యాదవ్, హన్మంత్ యాదవ్, తిమ్మన్న యాదవ్, పెంటన్న యాదవ్, సాయిలు యాదవ్, నాకొండ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


విరాళం అందజేస్తున్న బాలనారాయణ బ్రదర్స్

## పాలెం వెంకన్న హుండీ లెక్కింపు

**బిజినేపల్లి, జనవరి 24 ప్రభాతవార్త :** పాలెం గ్రామంలో వెలిసిన శ్రీ వేంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు శుక్రవారం నిర్వహించారు. గురువారం నాటికి స్వామివారి హుండీ లెక్కింపు చేయగా రూ. 2,95,970 భక్తుల కానుకల రూపంలో వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సి హెచ్ రంగారావు తెలిపారు. దేవాదాయ శాఖ పర్యవేక్షకులు వేంకటేశ్వరి పర్యవేక్షణలో 2024 సెప్టెంబర్ 4 నుండి ఈ సంవత్సరం 24 జనవరి వరకు లెక్కించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కురవి రామానుజా చార్యులు, జయంత్, శుక్లా, అరవింద్, చక్రపాణి, మాజీ ధర్మకర్తలు కమిటీ సభ్యులు గాడి సురేందర్, సొప్పరీ బాలస్వామి, మాజీ ప్రాదేశిక సభ్యులు జగన్ మోహన్, విశ్రాంత ఉపాధ్యాయులు లక్ష్మినారాయణ రెడ్డి, సిబ్బంది బాబయ్య, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తకోటలో కర్పూరి ఠాగూర్ జయంతి వేడుకలు

**కొత్తకోట జనవరి 24 ప్రభాతవార్త :** కొత్తకోట పట్టణ కేంద్రంలో శుక్రవారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం కొత్తకోట ఆధ్వర్యంలో కర్పూరి ఠాగూర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కృష్ణయ్య నాయి, అధ్యక్షులు భాస్కర్ నాయి, సహాయ సమాచార కార్యదర్శి చంద్రమోహన్ నాయి, సహాయ కార్యదర్శి రాజేష్ నాయి, ప్రధాన కార్యదర్శి యాదగిరి నాయి, వనపర్తి జిల్లా సలహాదారులు రామస్వామి నాయి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయి, జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ నాయి, సంఘం పెద్దలు మాసన్న నాయి, సత్యనారాయణ నాయి, సురేష్ నాయి, రాములు నాయి, నాగరాజు నాయి, రమేష్ నాయి, రమేష్ నాయి, భాస్కర్ నాయి, నారాయణ నాయి, శ్రీనివాసులు నాయుడు, నరేందర్ నాయి, బాలకృష్ణ నాయి, శ్రీనివాసులు నాయి, రవి నాయి, సంఘం యువకులు జనార్దన్ నాయి, రఘు నాయి, మహేష్ నాయి, రాజు నాయి, సుధీర్ నాయి, శివరాజు నాయి, అశోక్ నాయి, అనిల్ నాయి, బాలకృష్ణ నాయి, గోపి నాయి తదితరులు పాల్గొన్నారు.


కొత్తకోటలో జయంతి జరుకుంటున్న నాయి సభ్యులు

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు ఫలాలు : ఎమ్మెల్యే

**మల్దకల్ జనవరి 24 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల పై గ్రామ సభను నిర్వహించి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం మల్దకల్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు మోడల్ నమూనా నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించడం జరిగింది. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో చెప్పిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే ఫ్రీ బస్సు, 500 రూపాయల సబ్సిడీ గ్యాస్, 200 యూనిట్ కరెంటు, రుణమాఫీ వంటి కార్యక్రమాలు అమలు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీన ప్రతిష్టాత్మకంగా సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన నాలుగు పథకాలకు ప్రారంభించడం జరిగింది. ఇందులో రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పథకాలను అమలు చేయడం జరుగుతుంది. అందులో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులోని గతంలో గ్రామసభలో నమోదు చేసుకోలేనివారు ఎవరైనా ఉంటే మరొక అవకాశం కల్పించడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామసభలో అర్హులైన వారికి ఎంపిక చేసి వారికి ఈ సంక్షేమ పథకాలను అందించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా రైతులకు ఎకరానికి రెండు పంటలు చొప్పున 12 వేల రూపాయలు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుంది. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకోవడానికి 5లక్షల రూపాయలను మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లలో కూడా నిజమైన నిరుపేదలకు నివాసం లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలు 3500 కేటాయించడం జరిగింది. ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇల్లు లేని వారికి, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, ట్రాంజెండర్, ప్రాధాన్యత కల్పించడం జరుగుతుంది. ఇందిరమ్మ ఆత్మీయ పథకంలో గ్రామంలో నిరుపేద ఇలాంటి భూమిలేని వారికి 20 రోజులు పాటు ఉపాధి హామీ ఉన్నవారికి ఎంపిక చేయడం జరిగింది. వీటిలో అర్హులైన వారికి ఎంపిక చేసి వారికి ప్రభుత్వం నుండి వస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ పథకాన్ని అందిస్తామని తెలిపారు. ఏదైనా చిన్న చిన్న పొరపాటు జరిగి రేషన్ కార్డు రానివారు మరొకసారి ఈ ప్రజా పాలనలో గ్రామసభ నందు నమోదు చేసుకుంటే వారికి కూడా త్వరగా రేషన్ కార్డు వచ్చే విధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ నర్సింగరావు, ఎంపీడీఓ, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంట్రారాములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మధుసూదన్ రెడ్డి సీతారామ రెడ్డి, సత్యం రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, మాజీ ఎంపీపీ రాజారెడ్డి మాజీ జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో వైఎస్ చైర్మన్ విష్ణు, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, మండలం నాయకులు అజయ్, తూం కృష్ణ రెడ్డి గోపాల్ రెడ్డి, శివారెడ్డి, నరసింహ రెడ్డి, వెంకటన్న, రాజు, యాకోబు ,నర్సింహులు, లక్ష్మన్న, నరేందర్ మధు నాయకి, రాముడు, జీవన్ రెడ్డి ఆంజనేయులు, రాధాకృష్ణ రెడ్డి, పరుశురాముడు, తిమ్మరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ సెక్రటరీ ప్రవీణ్, మండలం యూత్ అధ్యక్షుడు తిమ్మప్ప, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మల్దకల్ మండలం కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు మోడల్ నమూనా నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

## ప్రజాపాలనలో ప్రతి కుటుంబానికి 6 గ్యారంటీలు అందిస్తాం

**పెబ్బేరు, జనవరి 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలనను అందించడమే లక్ష్యంగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తుందని. ఈ గ్రామసభల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ పథకాలద్వారా లబ్ధిచేకూరుతుందని వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్‌అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గత పదేళ్లుగా బిఆర్‌ఎస్ పార్టీ ప్రజలకు ఎలాంటి న్యాయం చేయలేదని గ్రామాలలోని నిరుపేదలకు పదేళ్లుగా ఒక్క రేషన్ కార్డు, గాని ఇండ్లు, ఇవ్వలేదని, నేడు నిర్వహించే గ్రామ సభల్లో రేషన్ కార్డుల కోసం, ఇందిరమ్మ ఇండ్ల కోసం వేలాదిగా దరఖాస్తులు వస్తున్నాయని, దరఖాస్తు చేసుకునే ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని ఎవ్వరు కూడా నిరాశ పడవద్దని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగు తుందని ప్రజలెవరు అధైర్యపడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో 7వవార్డ్ కౌన్సిలర్ ఎల్లస్వామి, 8వార్డ్ కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. గ్రామ సభలో పాల్గొన్న జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ, మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, వార్డ్ఇన్చార్జి సునీత, మార్కెట్ డైరెక్టర్ మోతే రాముడు, శివ సాయి, యుగంధర్ రెడ్డి, ముస్తాక్, జాంగిర్, సుధాకర్ గౌడ్ తదితర కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు కార్యకర్తలు అధికారులు 7వ, 8వవార్డ్‌లోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు నాయకులు

## ఆర్టీసి డ్రైవర్లను సన్మానించిన ఎమ్మెల్యే

**మక్తల్‌టౌన్, జనవరి 24ప్రభాతవార్త:** నేడు ఆర్టీసి డ్రైవర్ల దినోత్సవ సందర్భంగా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో స్థానిక బస్టాండ్‌లో ఆర్టీసీ డ్రైవర్లను, ఉద్యోగులను నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే ఆర్టీసీ డ్రైవర్లు, కార్మికులు, ప్రయాణికులతో కలసి స్థానిక బస్టాండ్‌లో టీ తాగుతూ ఆర్టీసీ కార్మికులు, డ్రైవర్లతో మాట్లాడారు. మమ్మల్ని గుర్తించి ఆర్టీసీ దినోత్సవ సందర్భంగా సన్మానించి నందుకు గాను ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రవికుమార్, మా జీ ఎంపీటీసీ లక్ష్మణ్‌సింగ్, గొల్లపల్లి నారాయణ, నాగేశ్వర్‌రావు, వాకిటి భాస్కర్, శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.



## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మాజీ జడ్పి చైర్మన్ సరిత

**గద్వాల, జనవరి 24 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేటీదొడ్డి మండలం సుల్తాన్ పురం గ్రామానికి చెందిన లక్ష్మీదేవి కి 60,000/- రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సరిత తిరుపతయ్య మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి అండగా నిలిచి, వైద్య, ఆరోగ్య సమస్యల కారణంగా ఆర్థిక సహాయ నిధిగా అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతయ్య ,మధుసూదన్ బాబు, ధరూర్ రవి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సుకన్య, ఆలూరు రవి, శాంతన్న, నర్సిములు, బంగి నవీన్ తదితరులు ఉన్నారు.

## అర్హులైన పేదవాడికి సంక్షేమ పథకాలు : ఎంపిడిఓ జయరాం

**నవాబ్‌పేట, జనవరి24 ప్రభాతవార్త:** అర్హులైన ప్రతిపేదవాడికి సంక్షేమపథకాలు అందుతాయని రుద్రారంలో జరిగిన గ్రామసభలో ఎంపీడీవో జయరాంనాయక్ తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ఈనెల26నుండి ప్రతిష్టాత్మకంగా అమలుచేయనున్న ఇందిరమ్మ ఇళ్ల, రేషన్ కార్డులు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుంది. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందించి అమలు చేస్తుందని అధైర్యపడవద్దని అధైర్యపడవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి అని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు 2 లక్షల వరకు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, మహిళల ఉచిత ఆర్టీసీ ప్రయాణం, గ్యాస్ సిలిండర్లు 500లకే అందిస్తున్నామని త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను కూడా అర్హులైన ప్రతి కుటుంబానికి అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో జయరాం నాయక్ మాట్లాడుతూ గ్రామసభల్లో చదివే జాబితా తుది జాబితా కాదు. జాబితాలో పేర్లు ఉంటే ఉన్నట్లు లేకపోతే రానట్లు కాదు అర్హత ఉండి పేరు రాకపోతే మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చని వాటి ఆధారంగానే ఫైనల్ లిస్ట్ విడుదల చేస్తారని పేదవాళ్ళకి మొదటి ప్రాధాన్యత ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు జయరాం నాయక్ అరేయ్ కిరణ్, ముజీబ్, అగ్రికల్చర్ ఏఈఓ శంకరమ్మ, ఐకెపిసిసి రామాంజనేయులుతో పాటు రుద్రారం గ్రామ ప్రజా ప్రతినిధులు రవీందర్ గౌడ్ గ్రామ అధ్యక్షులు అచ్చన్న అశోక్ వెంకటేష్ యాదవ్ కృష్ణయ్య గౌడ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 4 పథకాల కోసం గ్రామాలలో వెల్లువలా దరఖాస్తులు

**ఇటిక్యాల, జనవరి 24 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 4 సంక్షేమ పథకాలు అమలు కోసం ప్రభుత్వం అర్హుల జాబితా తయారు చేయగా ఆ జాతిత ప్రజల ముందు ఉంచేందుకు గాను ఈనెల 21 నుండి 24వ తేదీ వరకు గ్రామాలలో గ్రామ సభలను అధికారులు నిర్వహించారు. శుక్రవారం మండలంలో చివరి రోజు జరిగిన గ్రామసభలో వావిలాలలో డిప్యూటీ తాహసిల్దారు నందిని, మొగలి రావల్ చెరువు గ్రామంలో తాహసిల్దార్ నరేందర్, సాసనూలులో ఎంపీడీవో మహమ్మద్ అజార్ మొహియుద్దీన్, కోదండపురంలో ఎర్రవల్లి మండల తహసిల్దార్ నరేష్, వీరాపురంలో ఆర్.ఐ. శంషీర్, వల్లూరులో ఆర్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలు నేటితో ముగిశాయి. ఇటిక్యాల మండల కేంద్రంలో మొదటి రోజు గ్రామసభ నిర్వహించగా ఈ సభకు ముఖ్యఅతిథిగా జిల్లా రెవెన్యూ జాయింట్ కలెక్టర్ లక్ష్మినారాయణ హాజరయ్యారు. అధికారులు 4 పథకాల కోసం అర్హుల జాబితా చదివి వినిపించగా గ్రామస్తులు ఆ జాబితా ఆమోదించకపోవడంతో తిరిగి శుక్రవారం నాడు తాహసిల్దార్ నరేందర్, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఆర్ఐ భీమ్‌సేన్‌రావు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో పథకాల జాబితాలో అనర్హులను ఎంపిక చేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈనెల 26 నుండి 4 సంక్షేమ పథకాలు కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, పథకాలను అమలు చేయనుంది. ఈ పథకాల కోసం కులగణన సర్వే, ప్రజాపాలన, మీసేవ కేంద్రాల ద్వారా ప్రజలపై పథకాల కోసం దరఖాస్తులు చేసుకోగా గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు అర్హులైన వారిని సర్వే నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేసి ప్రభుత్వ ఆదేశాల మేరకు 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు గ్రామాలలో జరిగిన గ్రామసభలో అధికారులు జాబితా చదివి వినిపించారు. ఆ సమయంలో అన్నీ ఉన్న వారికే పేర్లు వచ్చాయని అర్హత ఉన్న వారికి జాబితాలో పేర్లు లేవని అధికారులకు మొరపెట్టుకున్నారు. దీంతో జాబితాలో పేర్లు లేనివారు తిరిగి దరఖాస్తులు చేసుకోవాలని చెప్పడంతో ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్తగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం దరఖాస్తులు ప్రతి పథకానికి వందలాదిగా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులకు చేసుకున్నారు. దీంతో గ్రామసభలో చేసుకున్న దరఖాస్తుదారుల అర్హుల జాబితా ఎలా ఉండబోతుందో. ఎప్పుడు వస్తుందోనని దరఖాస్తు దారుల్లో ఆందోళన మొదలైంది. నాలుగు రోజులపాటు పథకాల కోసం జరిగిన గ్రామసభలు మండలంలో ప్రశాంతంగా ముగిశాయి. గ్రామ సభలలో ఎంపీడీవో, తాహసిల్దారులు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీవో మహమ్మద్ అజార్ మోహియుద్దీన్

## ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయి : తహసీల్దార్

**మద్దూర్, జనవరి24 ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని మద్దూర్ తాసిల్దార్ మహేష్ గౌడ్ శుక్రవారం మద్దూరు ప్రజా పాలన గ్రామసభలో అన్నారు. గ్రామ ప్రజలకు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని అన్నారు. ఎవరికైనా అర్హులైన వారికి రాకపోతే మద్దూరు ఎంపీడీ వో ఆఫీసులో ప్రజా పాలన సెంటర్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన ప్రజలకు వివరించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఈనాలుగో పథకాలు వర్తిస్తాయని ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు. ఈ గ్రామ సభలో లిస్టులో పేరు లేని వారు ఎవరు అధైర్యపడవద్దని ఆయన ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి విలోక్ ఆయా శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహసీల్దార్ మహేష్‌గౌడ్

## సభను విజయవంతం చేయండి

**బాలానగర్, జనవరి 24 ప్రభాతవార్త:** జనవరి 28న మంగళవారం జడ్చర్లలో జరిగే మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ సభను విజ యవంతం చేయాలని బాలానగర్‌మండల ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ సంఘం, దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలకు వెళ్లి ఆ గ్రామాల ప్రజలను జనవరి 28న జడ్చర్లలో జరిగే సభకు తరలించి, సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ మండల ఎమ్మార్పీఎస్ ,అంబేద్కర్ సంఘం మరియు దళిత ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దళిత ప్రజా సంఘాల నాయకులు

## రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోండి : మండల వ్యవసాయ అధికారి

**చిన్న చింతకుంట, జనవరి 24 ప్రభాతవార్త:** మండలంలోని రైతులు రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజేష్ కన్నా తెలిపారు. జనవరి 1, 2025 వరకు కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్ పుస్తకం గల రైతులు ఈ రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ రైతు భరోసా కు అవసరమైన ధ్రువపత్రాలు పట్టాదారు పాస్ పుస్తకం లేదా డిజిటల్ సంతకం తో కూడిన ధ్రువ పత్రం జిరాక్స్, ఆధార్ కార్డు, బ్యాంకు సేవింగ్ ఖాతా జిరాక్స్ పత్రాలతో పూర్తిగా నింపిన దరఖాస్తు ఫారంను ఆయా క్లస్టర్ లోని వ్యవసాయ విస్తరణ అధికారికి సమర్పించాలని ఆయన తెలిపారు. గతంలో రైతు బందు లో బ్యాంక్ ఖాతా నెంబర్ మార్పు కావలసిన రైతులు కూడా దరఖాస్తు ఫారం పూర్తి చేసి సమర్పించాలన్నారు. గతంలో రైతుబంధు పొందిన రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవలసిన అవసరము లేదన్నారు. రైతు భరోసా దరఖాస్తుకు ఈ నెల 30 తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

# రోడ్డు భద్రతా మహోత్సవాల ర్యాలీని ప్రారంభించిన అధికారులు

**గద్వాల జనవరి 24 ప్రభాతవార్త :** టిజిఆర్‌టిసి ఆధ్వర్యంలో గద్వాలలో విస్తృత స్థాయిలో అవగాహన కొరకు శుక్రవారం ఆర్టీసీ డిపో నుండి డ్రైవర్లు ఆర్టీసీ సిబ్బంది విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా రవాణా శాఖ అధికారి కృష్ణారెడ్డి ఆర్టీసీ డిఎం సిహెచ్ మురళీకృష్ణ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి మాట్లాడుతూ జనవరి ఒకటవ తేదీ నుండి 31 జనవరి వరకు జరిగే మహోత్సవాల లో భాగంగా వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. వాటిలో భాగంగా జిల్లావ్యాప్తంగా వాహన చోదకులకు రోడ్డు భద్రతా నియమాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. దేశంలో గత ఏడాది సగటున 5 లక్షల మంది రోడ్డు ప్రమాదాలకు గురికాగా అందులో 1.70 లక్షలమంది, రాష్ట్రంలో 6000 మంది ప్రమాదాల వలన చనిపోవడం జరిగిందని ఆయన తెలిపారు. దీనిని అరికట్టాలంటే వాహన చోదకులు, ప్రయాణికులు, ప్రజలు అందరూ రోడ్డు భద్రత పైన అవగాహన పెంచుకోవడం వలన, ప్రతి ఒక్కరూ వాటిని పాటించడం వలన సదరు ప్రమాదాలని నివారించవచ్చని సూచించారు. వాహన చోదకులు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియపరుస్తూ, టూ వీలర్‌పై ప్రయాణం చేయువారు తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించి వాహనం నడపవలెను. కార్లలో ప్రయాణించినప్పుడు సీట్ బెల్ట్ ను విధిగా పెట్టుకోవలెను, హెల్మెట్, సీట్ బెల్ట్ లు ధరించడం వల్ల కొన్ని వందల ప్రాణాలు కాపాడబడ్డాయనీ వారన్నారు. కావున వాటిని నిర్లక్ష్యం చేయరాదునీ, మద్యం సేవించి వాహనం నడపరాదని, ఫోన్ మాట్లాడుతూ ఇతర ప్యాసింజర్లతో మాట్లాడుతూ మ్యూజిక్ వంటివి ఆపరేట్ చేస్తూ డ్రైవింగ్ చేయడం వలన దృష్టి మరలి ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. అలాగే మితిమీరిన వేగంతో వాహనాలను నడపరాదని పరిమిత వేగంలోనే జాగ్రత్తగా డ్రైవింగ్ చేయవలెనని సూచించారు. షార్ప్ కర్వ్ బ్లైండ్ కర్వ్ లలో ఓవర్టేక్ చేయవద్దని. ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న స్థలాల వద్ద ఓవర్టేక్ చేయరాదునీ, స్కూల్ జోన్ల వద్ద, పనిజరుగు ప్రదేశాలలో వేగాన్ని తగ్గించి వెళ్ళాలన్నారు. పొగమంచు, ధూళి, చీకటిగా ఉన్న కుడి ఎడమవైపులకు తిరిగేటప్పుడు అడ్వాన్సుడ్‌గా ఇండికేటర్ వేసి సైడ్ చూపించి తిరగవలెనని, కారులో నుండి కుడి వైపు దిగుతున్నప్పుడు ఏవైనా వాహనాలు వెనక నుండి వస్తున్నాయో లేదో చూసుకునే దిగాలని అధిక దూరాలు ప్రయాణం చేసేటప్పుడు మధ్య మధ్యలో కొద్ది సేపు విశ్రాంతి తీసుకోవడం తప్పనిసరన్నారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వాహనాన్ని జాగ్రత్తగా నడపవలెను. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్‌ను కలిగి ఉండాలనీ. వాహన ఇన్స్యూరెన్స్, పొల్యూషన్ తదితర పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. పిల్లలు ,గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, దివ్యాంగులు గల ప్రదేశాలలో వేగాన్ని తగ్గించి జాగ్రత్తగా నడపాలని, వాహన డ్రైవింగ్‌లో వారి భద్రత తో పాటు పాదాచారుల భద్రత కూడా తమ బాధ్యతగా భావించి డ్రైవర్లు జాగ్రత్తగా వాహనాలని నడపవలెనని తెలిపారు. డిఎం మురళీ కృష్ణ మాట్లాడుతూ జిల్లాలో గల వివిధ పాఠశాలల్లో కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత, రోడ్డు నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ డ్రైవర్లుగా ఎంపికైన రాములు సతీష్ బాబు బి.వి.రాములను జిల్లా రవాణాధికారి, డిఎం, ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రమేష్, సిఐ జోజమ్మ ,టి ఐ కేఎస్ శెట్టి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా రవాణా శాఖ అధికారి కృష్ణారెడ్డి, ఆర్టీసీ డిఎం సీహెచ్ మురళి కృష్ణ

## దేవదారి కుంట తండాలో ప్రజా పాలన గ్రామసభ

**ఉప్పునుంతల, జనవరి 24 (ప్రభాతవార్త):** మండలంలోని దేవదారి కుంట తండా గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి చందర్ లాల్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల కోసం గతంలో దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలను చదివి వినిపించారు. నివేదికలో పేర్లు రానివారు తిరిగి దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ ప్రమీల సూచించారు. ఈ గ్రామ సభలకు మండల ప్రత్యేక అధికారి చందు నాయక్, తహసీల్దార్ ప్రమీల, ఉప తహసీల్దార్ కేవిన్, మండల విస్తీర్ణ అధికారిణి మంజుల, సర్వేయర్ షఫీ ఉల్లా, మాజీ ఎంపిటిసి వెంకటేష్, ఈజీఎస్ సిబ్బంది సుఖ జీవన్, అంగన్వాడీ కార్యకర్తలు, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ శాఖ అధికారులు, గిరిజన సోదరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని: తహసీల్దార్‌కు వినతి**

మండలంలోని దేవదారికుంట తండా గ్రామపంచాయతీ పరిధిలోని గుట్టమీది తండాలో ఉన్న ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని, ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కోరుతూ గ్రామసభలో తహసీల్దార్ ప్రమీల, రైతు భరోసా ప్రజాపాలన గ్రామసభల ప్రత్యేక అధికారి చందు నాయక్‌కు గుట్ట మీది తండాకు చెందిన గిరిజన సోదరులు వారికి వినతి పత్రాన్ని అందజేశారు.

## లట్టుపల్లికి పల్లె వెలుగు ఆర్టీసీ బస్సు

**◆ హామీ నిలబెట్టుకున్న ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే**


లట్టుపల్లికి బస్సు రాకతో సంతోషం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

**బిజినేపల్లి, జనవరి 24 (ప్రభాతవార్త):** లట్టుపల్లి ప్రజాపాలన గ్రామసభలో పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, శాసనమండలి సభ్యులు కూచుకుల్ల దామోదర్‌రెడ్డి, స్థానిక శాసనసభ్యులు రాజేష్ రెడ్డి హామీని వెంటనే అమలు పరచడం పట్ల లట్టుపల్లి గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఆర్టీసీ బస్సు లట్టుపల్లికి రావడంలేదని, గ్రామస్తులు గిరిజన వాసులు,ఉద్యోగస్తులు,వ్యాపారస్తులువిద్యార్థులకు విద్యాభ్యాసం చేయుటకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ముదవత్ గోవింద్ నాయక్ అన్నారు. శుక్రవారం నాడు ఉదయం 9గంటలకు లట్టుపల్లికి పల్లె వెలుగు ఆర్టీసీ బస్సు రావడంతో గ్రామస్తులు,గిరిజనులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు గ్రామ సభలోఇచ్చిన హామీని వెంటనే అమలుపరచడం ప్రభుత్వం పనితీరుకు నిదర్శనమని అన్నారు. ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం,సాయంత్రం వేళలో సౌకర్యం ఉన్నట్లు హామీని నెరవేర్చిన ఎంపీ మల్లు రవి, శాసనసభ్యులు కే.రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాములు,చంద్రగౌడ్,పాండు,రామచందర్,తిరుపతిరెడ్డి, మన్యంరెడ్డి,వెంకటరెడ్డి,సాయిరెడ్డి, వెంకట్ స్వామి, శ్రీనివాసులుయాదవ్, శ్రీను,మాజీ సర్పంచ్ ఎం.సాలెమ్మ,ఎం.కృష్ణ మాన్య రాజు, రాజునాయక్,మహేష్, కృష్ణాజీ లక్ష్మయ్యగౌడ్ వివిధ గ్రామాల ప్రజలు, గిరిజనులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు

**◆ మహబూబ్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనిత మధుసూదన్ రెడ్డి**


మాట్లాడుతున్న అనిత మధుసూదన్ రెడ్డి

**మహబూబ్‌నగర్ (హన్వాడ), జనవరి 24 ప్రభాతవార్త:** రేషన్ కార్డులతో ఇందిరమ్మ ఇండ్లు అందజేసే ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని మహబూబ్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి తెలిపారు. హన్వాడ మండలం ఎల్లంబాయి తాండ గ్రామంలో గ్రామ సభకు ఆమె హాజరై మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలు రేపటి నుండి అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వి.మహేందర్, మండల మహిళా అధ్యక్షురాలు నవనీతమ్మ, కిష్టంపల్లి చెన్నయ్యయాదవ్, చందర్‌నాయక్, సత్యం, వెంకటేష్, ఇందిరమ్మ కమిటి సభ్యులు, ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలి : అదనపు కలెక్టర్

**వనపర్తి టౌన్ జనవరి 24 (ప్రభాతవార్త) :** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండడమే కాకుండా, వాటిని తప్పక పాటించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల సంచిత్ గంగ్వార్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో రోడ్డు భద్రతపై ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో పోటీలు నిర్వహించి ఎంపికైన విద్యార్థులకు జిల్లాస్థాయిలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ పోటీలలో పీపనగండ్ల విద్యార్థుల బృందం ప్రథమ స్థానంలో నిలవగా, మదనాపురం, కొత్తకోట మండలాల బృందాలు తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒకరు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండడమే కాకుండా,తప్పనిసరిగా నియమాలను పాటించాలని కూడా తెలిపారు. బైక్ పై ప్రయాణించేటప్పుడు హెల్మెట్, షూస్ ధరించాలని సూచించారు. ఈ సందర్భంగా క్విజ్ పోటీలలో హాజరై అత్యుత్తమంగా ప్రతిభ కనబరిచిన వారిని అదనపు కలెక్టర్ అభినందించారు. గెలుపొందిన టీమ్ లకు త్వరలోనే బహుమతి ప్రధాన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జై రథయాత్ర కొనసాగింపు

**పెబ్బేరు జనవరి 24 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలంలో మాదిగ ఉపకులాలఎస్సీ వర్గీకరణ కొరకు సాంస్కృతిక కార్యక్రమం లక్ష డబ్బులు వెయ్యి గొంతులు సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించడానికి ఫిబ్రవరి 7 హైదరాబాద్ నందు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు అన్ని జిల్లాల మండల కేంద్రాల నుండి మాదిగ జాతిని మేలుకొలుపుతో హైదరాబాదులో జరిగే సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కొరకు శుక్రవారం రోజు వనపర్తి జిల్లాలో ప్రవేశించి పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామం నుంచి పెబ్బేరు మున్సిపాలిటీ మండలంలో పలు గ్రామాల నందు పెబ్బేరు మున్సిపాలిటీ పట్టణం, కంచిరావుపల్లె గ్రామాల గుండాలక్ష డబ్బులు వేయి గుంతలకార్యక్రమాన్ని నిర్వహించడం కొరకు కళాబృందం, డప్పు కళాకారుల బృందానికి స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మార్పీఎస్ నాయకులు భారీగా తరలివచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సామాజిక న్యాయం ధర్మమైంది అని తెలుసుకొని బిసి వర్గాల నాయకులు బీసీ సంఘాల అందరి మద్దతుతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో డప్పు కళాకారుల బృందం అధ్యక్షులు డప్పు స్వామి కళాబృందంఎమ్మార్పీఎస్ రాష్ట్రనాయకులు మందనరసింహ,జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు, పెబ్బేరు మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ ,సాయినాథ్ ,పెద్దింటి వెంకటేష్ ,గాడిమూడి మన్యం ,మాజీ డైరెక్టర్ రాములు, మాలేపల్లి మన్యం, మధు, పెబ్బేరు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మహేష్, చెలిమెల్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మహేష్ ,అశోక్ ,పెబ్బేరు దండోరా అధ్యక్షులు రాజశేఖర్,షర్మిల ,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మహేష్ ,వివిధ గ్రామాల డబ్బు కళాకారులు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## టిజిబి వారి లోన్లతో ఆర్థికంగా ఎదగాలి

**◆ టిజిబి రీజనల్ మేనేజర్ వి.రంజిత్ కుమార్**


యూనిట్‌ను ప్రారంభిస్తున్న టిజిబి రీజనల్ మేనేజర్ వి.రంజిత్ కుమార్

**జడ్చర్ల, జనవరి 24, ప్రభాతవార్త:** తిమ్మాజిపేట మండలం మారేపల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆవంచ బ్రాంచ్ వారి ఆర్థిక సహాయంతో శుక్రవారం పీఎంఎఫ్‌యం యూనిట్‌ను టీజిబి రీజనల్ మేనేజర్ వి.రంజిత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసన్నలక్ష్మి మహిళా సంఘంలోని శివరంజని సభ్యురాలికి 2,50,000 రూపాయలు బ్యాంకులోన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈలోను సహయంతో ఆర్థికంగా ఎదగాలని ఆయన తెలిపారు. అదేవిధంగా అవంచ బ్రాంచి మెనెజరు సునీల్‌కుమార్ మాట్లాడుతూ సభ్యురాలి వాటాదనం రూ.50 వేలతో కందిపప్పు తయారీ కేంద్రమును ఏర్పాటు చేసుకొనుటకు బ్యాంకు నుండి సహాయం అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి ఏపిఎం, ఫీల్డ్ ఆఫీసర్ అశోక్ యాదవ్, యాదమ్మ సిసి, గ్రామ సంఘం వివోఏ చంద్రిక గ్రామ సంఘం అధ్యక్షురాలు, హైమావతి కార్యదర్శి నాగమ్మ పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి గ్రామ సంఘంలోని మహిళలు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా పని చేసుకుందాం!

**స్నేహపూర్వక వాతావరణంలో అభివృద్ధి అంశాలపై చర్చిద్దాం : వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**


కౌన్సిలర్లను సత్కరించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి జనవరి 24 ప్రభాతవార్త:** మున్సిపల్ సమావేశం అంటే స్నేహపూర్వక వాతావరణం లో అభివృద్ధి అంశాల పైన చర్చించాలని, పార్టీలకతీతంగా పరస్పర సహకారాలతో వ్యవహరిస్తేనే పట్టణంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధ్యమవుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వనపర్తి మున్సిపాలిటీ సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. పార్టీలకతీతంగా వనపర్తి పట్టణంలోని అందరం పనిచేసి పట్టణాన్ని త్వరితగతిన పూర్తిస్థాయిలోఅభివృద్ధి చేసుకుందామని అన్నారు. పార్టీలపరమైన భేదాభిప్రాయాలు లేకుండా అన్ని వార్డులలో ఒకే రకమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు అందరూ సహకరించాలని ఆయన సూచించారు. వనపర్తి పట్టణంలో టాక్స్‌లకు సంబంధించి వివరాలు సేకరించి నిబంధనల ప్రకారం వ్యవహరించాలని తెలిపారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో రోడ్డు కటింగ్‌బాధితులకు కాకుండా ఇతరులకు కేటాయించినట్లు ఉన్న ఆరోపణలపై విచారించి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు కౌన్సిలర్లు సైతం కలిసి రావాలని ఆయన అన్నారు. పత్రికా మిత్రులకు ఇచ్చిన ఇళ్ల స్థలాలకు సంబంధించినటువంటి విషయంలోను ఎలాంటి ఆధారాలు లేవనివాటిపై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించేల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణంలో ప్రస్తుతం జరుగుతున్న, పలు దశల్లో పురోగతిలో ఉన్న పనులను ఎట్టి పరిస్థి తుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. వనపర్తి మున్సిపాలిటీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుందామని అందుకు తాను అన్ని వేళలసహకారం ఉంటదన్నారు.పదవి కాలం పూర్తయ్యే సందర్భంగాఎమ్మెల్యే పట్టణంలోని కౌన్సిలర్లు అందర్నీ పూలమాలలతో, శాలువాలతో, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కమిషనర్ పూర్ణచందర్, 33 వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల ప్రధాన సూత్రదారి అరెస్ట్


నిందితులను మీడియా ఎదుట ప్రవేశపెట్టిన పోలీసులు

**వనపర్తి క్రైమ్ జనవరి24 ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని తండాలు ఇతర చుట్టుప్రక్కల గ్రామాలలోని అమాయక యువకులకు డబ్బు ఆశ చూపి సైబర్ నేరాల వైపు మళ్ళించి వారి బంగారు భవిషత్తును ఆగం చేసిన సైబర్ నేరాల ప్రధాన సూత్రదారుడు కరడుగట్టిన సైబర్ నేరగాడు వర్త్యావత్ రమేష్ నాయక్అలియాస్ (లడ్డు రమేష్) పట్టుబడ్డాడు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని సీఐ కార్యాలయంలో వనపర్తి సైబర్ క్రైం డిఎస్పీ,ఎన్‌బి రత్నం, వనపర్తి సీఐ,క్రిష్ణ తెలిపిన వివరాలు గత మూడు,నాలుగు సంవత్సరాల నుండి రెండు రాష్ట్రాలకు సంబంధించిన అమాయక ప్రజలను ఇండియా బుల్స్, ధని, అలాగే ముద్ర లోన్స్ పేరు మీద సైబర్ నేరాల ద్వారా దోచుకుంటున్న అనేక సైబర్ నేరస్తులను, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ షికా గోయల్, ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అధ్వర్యంలో జిల్లా సైబర్ సెక్యూరిటి బ్యూరో డిఎస్పీ ఎన్‌బి రత్నం, వనపర్తి డిఎస్పీ వేంకటేశ్వర రావు, ఫైబర్ సెక్యూరిటీ, వనపర్తి జిల్లాపోలీసు అధికారులు సిబ్బంది సహకారంతో ఇప్పటికి (29) మంది సైబర్ నేరస్తులను అరెస్ట్ చేసి జైలుకు పంపిన విషయము తెలిసినదే కేసు పూర్వపరాలకు ఈ విధంగా ఉన్నాయి. 20 ఫిబ్రవరి 2024నమధ్యాహన సమయంలో ఆలకుంట రాముడు పుల్గరచెర్ల గ్రామం పీపనగండ్ల మండలంకు చెందిన డిజె వెంకటేష్, అనే సైబర్ నేరస్తుడు రమేష్ బీహార్ రాష్ట్రానికి చెందిన ఇతర సైబర్ నేరస్తుల సహకారంతో, ఫోన్ చేసి మీకు 2 లక్షల రూపాయలు లోన్ మంజూరు అయిందని అందుకుగాను మీరు ముందుగానే ఇన్సురెన్స్, డబ్బులు చెల్లించవలసి ఉంటుందని వారికి గూగుల్పే ద్వార, డాక్యుమెంటేషన్ చార్జీల పేరిట విడతల వారీగా సుమారు రూ. 33,993, రూపాయలు ఆన్లైన్ పంపించి మోసపోయాడు ఈ కేసు విచారణలో భాగంగా నిందితుడు వర్త్యావత్ రమేష్ నాయక్ పోలీసులకు తెలిపిన వివరాలు తన తండావాసులు ఎర్రగట్టు తాండ పామిరెడ్డిపల్లి ముందరితాండ, ఛీకర్ చెట్టు తాండ, పిల్లికుంట తాండ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని సూర్తి తండా, కనకాపూర్ తాండా వివిధ గ్రామాలకు చెందిన అనేక మంది యువకులను సైబర్‌నేరాలు చేసేందుకు ఢిల్లీ,కోల్‌కత్త, పాట్నాలకు పిలిపించి వారికీ శిక్షణ ఇచ్చి వారితో రోహిత్ రాజు భాయ్ సోను,పవన్, జి.రాజు రాజు భల్లం, శివకుమార్ శంకర్‌జీ,పంకజ్‌అంకిత్ సహకారంతో సైబర్ నేరాలు చేయించి, వారు వసూలు చేసిన డబ్బులలో నుంచి వారి వాటా కింద 30శాతం డబ్బులు ఇప్పించి, తానుపైన తెలిపిన బీహార్ రాష్ట్రానికి చెందినా వారి ద్వార కమిషన్ డబ్బులు తీసుకోనేవాడు.ఆ విధంగా నిందితుడు ఇప్పటివరకు సుమారు ఒక కోటి రూపాయల కంటే ఎక్కువగానే సంపాదించినట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో నేరస్తుడికి సహకరించిన అతని అన్న చంద్రశేకర్, అతని అమ్మ గోపమ్మని కూడా కేసులో నేరస్తులుగా చేర్చారు. నిందితుడు సైబర్ నేరాల ద్వార సంపాదించిన డబ్బులతో తన తండాలో సుమారు 45 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఒక ఇల్లు నిర్మించాడు. వనపర్తి పట్టణంలో సూర్యనంద్ర స్కూల్ సమీపంలో 24 లక్షల రూపాయలు విలువగల రెండు ప్లాట్లను కొనుగోలు చేసినట్లు పోలీసులు తెలిపారు. 12 లక్షల 50 వేల విలువగల కియా సోనెట్ కార్ కొనుగోలు చేశాడు. మిగిలిన డబ్బులను తన జల్సాలకు వాడుకున్నాడని పోలీసులు తెలిపారు.

# రిలే నిరాహార దీక్షలు


ఎస్ఈ కార్యాలయం వద్ద దీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్, జనవరి24 ప్రభాతవార్త:** విద్యుత్ ఆర్టిషన్ ఎస్ఈ కార్యాలయం వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 5వ రోజు దీక్షలను టియుసిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖలో ఆర్టిషన్స్ గత 7 సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో సపరేట్ రూల్స్ (స్టాండింగ్ ఆర్డర్ సర్వీస్ రూల్స్) పెట్టి కార్మికులను శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని అన్నారు.ఈ దీక్షకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల కార్యదర్శి అంబదాస్ మాట్లాడుతూ ఆర్టిషన్ కార్మికులను వారి విద్యార్హతల ఆధారంగా వారికీ కన్వర్షన్ ఇవ్వడానికి సంస్థపై ఎలాంటి ఆర్థిక పడదని అలాగే ఒక్క విద్యుత్ సంస్థలో రెండు రకాల సర్వీస్ రూల్స్ పెట్టడం దేశంలో ఎక్కడ లేదన్నారు. ఆర్టిషన్ కార్మికులను ఇప్పటి ప్రభుత్వం 2023 ఎన్నికల సమయంలో మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే రెగ్యులరైజ్ చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. 20 వేల మంది ఆర్టిషన్స్ ని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్టేట్ టియుఎసి జెఎసిజాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కన్వీనర్ బండారి రాములు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలేష్, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, రాఘవేందర్‌రావు, శ్రీనివాస్‌చారి ,ప్రభాకర్, బి.అశోక్, యాదయ్య, మల్లేష్, పి. రాఘవేందర్, మోహన్‌నాయక్, కె. మోహన్‌నాయక్, భరత్‌కుమార్‌రెడ్డి,అశోక్,సతీష్, నాగేందర్, రవికుమార్‌గౌడ్, శ్రీకాంత్, వినోద్‌కుమార్,వై. విజయ్ కుమార్,శ్రీహరిగౌడ్,జంగయ్య, సురేష్ తదితరులు ఉన్నారు.

# ముగిసిన గ్రామసభలు



**- కొన్ని చోట్ల ప్రశంసలు..**
**కొన్ని చోట్ల ప్రతిఘటనలు**
**- అధికార,విపక్ష నాయకుల మధ్య వాగ్వాదాలు**

**భూత్పూర్,జనవరి 24,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనలో సంక్షేమ పథకాల అమలు కోసం ప్రజల నుంచి తీసుకున్న అభ్యర్థనల్ని నిశితంగా పరిశీలించి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేసి అధికారులు,ప్రజాప్రతినిధులు,స్థానికుల సమక్షంలో అందరి ఆమోదం పొందేందుకు నిజమైన వాస్తవమైన, అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ఉద్దేశించిన గ్రామసభలు శుక్రవారంతో ముగిశాయి.గ్రామసభల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు కొన్ని చోట్ల ప్రశంసలందుకోగా, మరికొన్ని విపక్షాల నుంచి ప్రతిఘటనలెదుర్కొనక తప్పలేదు. అక్కడక్కడా గ్రామసభల్లో అధికార,విపక్ష నాయకుల మధ్య వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి.మున్సిపాలిటీలోని గోప్లాపూర్, అమిస్తాపూర్‌లలోను,మండలంలోని మద్దిగట్ల, మొల్గర,అన్నాసాగర్‌లలోప్రతిఘటనలు,వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి.గ్రామసభలు ఈ నెల 21మంగళవారం నుంచి ఆరంభమై ఈ నెల24 శుక్రవారంతో ముగిశాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గ్రామసభలు నిర్వహించారు. భూత్పూర్ మున్సిపాలిటీలో ఎక్కువగా ఇళ్లు, రేషన్‌కార్డులపైనే ప్రజలు అధికంగా స్పందించినట్లు తెలుస్తోంది. గ్రామసభల్లో భూత్పూర్ మున్సిపాలిటీలోని పదివార్డులలో అర్హులుగా గుర్తించి మొత్తం 553 ఇందిరమ్మ ఇళ్ల జాబిత సిద్ధంకాగా,447రేషన్‌కార్డుల జాబితాను సిద్ధం చేశారు. కొత్తగా 151మంది ఇందిరమ్మ పథకం కింద దరఖాస్తు చేసుకోగా,128 మంది రేషన్‌కార్డుల కోసం కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు.మండలంలోని 16గ్రామ పంచాయతీలలో ఈ నెల 21నుంచి 24వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించిన గ్రామసభల్లో కొత్తగా ఇందిరమ్మ ఇళ్ల కోసం 384,రేషన్‌కార్డుల కోసం 862, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 75, ఇందిరమ్మ రైతు భరోసా కింద 3,రైతు రుణమాఫీ కోసం ఒకరు,ఇతరములు 18 దరఖాస్తులు ప్రజల నుంచి వచ్చినట్లు ఎంపిడీఓ ప్రభాకర్ తెలిపారు.మున్సిపాలిటీలోని పదివార్డుల వారీగా మంజూరైన వారితో పాటు కొత్తగా వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తే ఒకటవ వార్డు నుంచి ఇందిరమ్మ ఇళ్లు 147 మంజూరు కాగా,కొత్తగా 35దరఖాస్తు చేసుకున్నారు.ఇదేవిధంగా 80మందికి రేషన్‌కార్డులు మంజూరు కాగా,కొత్తగా 51 దరఖాస్తు చేసుకున్నారు పింఛన్ కోసం 23 దరఖాస్తు చేసుకున్నారు.మున్సిపాలిటీ రెండో వార్డు నుంచి 198 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 40కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు.ఇదేవిధంగా 57 రేషన్ కార్డుల జాబితా సిద్ధంకాగా,మరో 35మంది కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు. మూడో వార్డు నుంచి 138 ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకాగా ,కొత్తగా 56దరఖాస్తులు వచ్చాయి.ఇదేవార్డు నుంచి 129 రేషన్‌కార్డులు,39మంది కొత్తగాదరఖాస్తు చేసుకున్నారు పింఛన్ కోసం ఏడుగురు కొత్తగాదరఖాస్తు చేసుకున్నారు. నాల్గో వార్డు నుంచి 129ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 33మంది కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు.ఇదేవిధంగా 122 రేషన్‌కార్డులు ఇళ్లురాగా,16మంది కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు.ఐదోవార్డుకు 113ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా,ఒక దరఖాస్తు కొత్తగా వచ్చింది.ఇదేవిధంగా రేషన్‌కార్డు కోసం 85మందికి మంజూరు కాగా, కొత్తగా 21 దరఖాస్తులు కొత్తగా చేసుకున్నారు.పింఛన్ కోసం ఒక దరఖాస్తు వచ్చింది .ఆరో వార్డు నుంచి 116ఇందిరమ్మ ఇళ్లురాగా,కొత్తగా ఐదు దరఖాస్తులు వచ్చాయి.ఇదేవిధంగా 63 రేషన్‌కార్డులు మంజూరు కాగా,కొత్తగా 13దరఖాస్తులు వచ్చాయి.ఏడో వార్డు నుంచి 102 ఇందిరమ్మ ఇళ్ల మంజరు కాగా,కొత్తగా 23 దరఖాస్తులు చేసుకున్నారు.ఇదేవిధంగా 98రేషన్‌కార్డులు మంజూరుకాగా,33దరఖాస్తులు కొత్తగావచ్చాయి.పింఛన్ కోసం ఒకటి,మహాలక్ష్మి పథకంకింద రెండు దరఖాస్తులు వచ్చాయి. 8వ వార్డుకు 135ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, కొత్తగా 21దరఖాస్తులను అధికారులు స్వీకరించారు.ఇదేవార్డుకు 116 రేషన్‌కార్డులు మంజూరు కాగా,కొత్తగా 42మంది దరఖాస్తు చేసు కున్నారు.తొమ్మిదో వార్డుకు 190ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకాగా,మరో38మంది కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు.రేషన్‌కార్డు కోసం 103మందికి మంజూరు కాగా,కొత్తగా 57మంది దరఖాస్తు చేసుకున్నారు.పదోవార్డుకు 178 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా,మరో 51మంది కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు.ఇదేవార్డుకు 104 రేషన్‌కార్డులు మంజూరు కాగా,కొత్తగా 14మంది రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు మున్సిపల్ మేనేజర్ శంకర్‌నాయక్ తెలిపారు. మొత్తం మీద భూత్పూర్ పట్టణ,మండల పరిధిలో నాలుగు రోజులపాటు నిర్వహించిన గ్రామసభలుకొన్ని చిదురు ముదురు సంఘటనల్ని మినహాయిస్తే సాఫీగా జరిగాయని చెప్పాలి.

## ఇందిరమ్మ ఇల్లు నమూనాకు భూమిపూజ

**మద్దూర్, జనవరి 24 ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇల్లు నమూనా భూమి పూజ కార్యక్రమం శుక్రవారం ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో సింగిల్ విండో చైర్మన్ నరసింహ భూమి పూజ చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు ఐదు లక్షల రూపాయలు ప్రతి వినియోగదారునికి అందించడం జరుగుతుందని ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నారు. ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డుల నిరంతర ప్రక్రియ ఎప్పుడైనా ఎంపీడీవో ఆఫీసులో అర్హులైన లబ్ధిదారులుదరఖాస్తు చేసుకోవచ్చని హౌసింగ్ పీడీ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కోస్గి మార్కెట్ కమిటీ ఏఎంసి చైర్మన్ భీమప్ప,కాంగ్రెస్ నాయకులు రమేష్ రెడ్డి, యాసిన్, వీరేష్ గౌడ్, జంగం బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీలకు బ్రహ్మోత్సవాల ఆహ్వానం

**బిజినేపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:** పాలెం శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డిలకు మర్యాదపూర్వకంగా ఆహ్వానం పలికారు. ఆలయ ఈఓ రంగారావు, ప్రధానార్చకులు కొరివి రామాంజనేయ చార్యులు, గ్రామస్తులు సీనియర్ జర్నలిస్ట్ ,వెంకట్ రెడ్డి గోవిందు రామకృష్ణ,తమటం జయకృష్ణ గౌడ్, ఆలయ కమిటీ మాజీ సభ్యులు సొప్పరి బాలస్వామి, గాడి సురేందర్, తదితరులు ఉన్నారు.

## సంక్షేమ పథకాలను పారదర్శకంగా వర్తింపజేయాలి

**ఉప్పునుంతల, జనవరి24 ప్రభాతవార్త:** రాజకీయ పార్టీలకతంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికి వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు వసురాంనాయక్, మాజీ ఎంపిటిసి మాన్యనాయక్ తదితరులు డిమాండ్ చేశారు.శుక్రవారం దేవదారికుంట తండాలో జరిగిన రైతు భరోసా ప్రజాపాలన గ్రామసభకు హాజరైన అధికారులకు వినతి పత్రం అందజేశారు. గ్రామసభలో తీసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సర్వే చేసి అర్హులైన వారికిప్రభుత్వ సంక్షేమపథకాలను వర్తింపజేయాలనివారు డిమాండ్ చేశారు.

## వికలాంగుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన చైర్మన్

**పెబ్బేరు జనవరి 24 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యతో సమావేశం అయ్యారు. వికలాంగులకు సబ్సిడీ రుణాలు వికలాంగుల సమస్యలపై చర్చించినట్లు దానికి చైర్మన్ సానుకూలంగా స్పందించారని త్వరలో వికలాంగులకు అందరికీ సబ్సిడీ రుణాలు అందజేస్తామని తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా వికలాంగుల సమస్యలను చర్చిస్తున్న మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు టి వెంకటేష్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం అధ్యక్షులు, ఎస్ భాను కుమార్, ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా చిత్రకారుడు రాజు తన చేతితో లెక్కించిన ముత్తినేని వీరయ్య చిత్రపటాన్ని వారికి అందజేశారు.

## ముగిసిన ప్రజా పాలన గ్రామ సభ

**మక్తల్, జనవరి 24ప్రభాతవార్త:** మాద్వార్ గ్రామంలో నిర్వహించిన, ప్రజా పాలనలో భాగంగా రేషన్ కార్డుల కొరకు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతుభరోసా ఈ నాలుగు అంశాలపై చర్చించి దరఖాస్తులు స్వీకరించారు. అధికారులు పంచాయితీ సెక్రటరీ రాజేష్, డిఆర్‌డిఓ మొగులప్ప, మాజీ ప్రజా ప్రతినిధులు,ఎంపీడీఓ రమేష్, ఏఈఓ చందన,టీఏ లక్ష్మారెడ్డి, ఎఫ్ఏ శ్రీనివాస్, గ్రామ పెద్దలు, సంతోష్ రెడ్డి, రాజేశ్వర్‌రావు, డా .శ్రీనివాస్‌రెడ్డి, డా.ఆశప్ప, వడ్ల సత్యప్ప, బొంబాయి శంక్రప్ప, వెంకటేశ్ గౌడ్,రామకృష్ణ (ఆర్ఎంపి),బాట విశ్వనాథ్, బూదబోయి బాలు, వడ్ల రాజు,కర్వా వెంకటరమణ,ఏరంకొల్ల నాగరాజ్, ఎరంకొల్ల వెంకటేశ్,అరికెరి సవరప్ప బుడబొయి నరేష్ ,అంగన్ వాడి టీచర్లు, మహిళలు, గ్రామ పంచాయితి సిబ్బంది, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గోన్నారు.

## స్పోర్ట్స్ మెటీరియల్ అందజేత

**రాజాపూర్, జనవరి 24 ప్రభాతవార్త:** రాజాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మెటీరియల్ అందజేశారు. శుక్రవారం శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ సీఈవో నలిని రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పోర్ట్స్ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు అన్ని రకాల ఆటల పోటీలలో పాలుపంచుకోవాలని ఈ స్పోర్ట్స్ మెటీరియల్ విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగపరచుకొని వివిధ రంగాలలో రాణించాలని ఆయన విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. స్పోర్ట్స్ మెటీరియల్ అందజేసినందుకు శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్‌కు మండల విద్యాధికారి సుధాకర్‌తో పాటు జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

**బిజినేపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన సంఘటన శుక్రవారం సాయంత్రం సల్కరపేట గ్రామంలో చోటుచేసుకుంది. రైతు బలిజ శ్రీశైలంకు చెందిన దాదాపు పది ట్రాక్టర్ల వరిగడ్డి పశు సంపాద కోసం దాచి ఉంచినట్లు వివరించాడు. సాయంత్రం వేళ ఒక్కసారిగా గడ్డివాము నుండి మంటలు రావడంతో అప్రమత్తమైనా రైతులు మంటల్ని ఆర్పే ప్రయత్నం చేసిన వీలు కాలేదు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వాహనం వచ్చి దగ్ధమవుతున్న గడ్డివామును పూర్తిగా ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో రైతుకు దాదాపు 90వేల రూపాయల దాకా నష్టంవాటిల్లినట్లు తోటి రైతులుతెలిపారు. బాధ్యత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని రైతులు మాజీ ఎంపీటీసీ గొర్ల అంజి కోరారు.

## విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి

**వనపర్తి, జనవరి 24 ప్రభాతవార్త:** విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని మండల విద్యాధికారి మద్దిలేటి సూచించారు. శుక్రవారం స్థానిక నారాయణ పాఠశాలలో నిర్వహించిన జోనల్ స్థాయి మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల ద్వారా విద్యార్థుల అంతర్గత నైపుణ్యాలను వెలికి తీయడం ప్రధాన ఉద్దేశమని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. వనపర్తి, షాద్ నగర్, నారాయణ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ మద్దిలేటి మాట్లాడుతూ గమనించడం, మాట్లాడటం, చదవడం, రాయడం (ఎల్ఎస్ఆర్‌డబ్ల్యూ) వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ప్రతి విద్యార్థికి అవసరమని సూచించారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని,ఈ పోటీల్లో పాల్గొనడం ద్వారా తమ భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని పేర్కొన్నారు.నారాయణ సంస్థల డీజీఎం వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి పోటీల్లో పాల్గొనడం ద్వారా స్వీయ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని, భవిష్యత్తు లో మరింత పురోగతి సాధించేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ సంస్థల మహబూబ్‌నగర్ ఏజీఎం, ఆర్ అండ్‌బి సభ్యులు, ఆర్ఎస్టిలు, ప్రిన్సిపాళ్లు, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

వార్త VAARTHA CLASSIFIEDS

**FOR SALE**

★ SALE: 175 Sq.yd. North East Corner Plot in Jadcherla KVMPT - Bangalore Highway: Call - 9948124949.
(Ro.No.37375)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# గడపగడపకు సంక్షేమ పథకాలు అమలు చేస్తాం : ఎమ్మెల్యే

**మొదటి పేజీ తరువాయి భాగం..**

వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో రూ. 12 వేల అందించడం జరుగుతుందన్నారు. జానంపేట గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని వ్యవసాయ కూలీల జాబితా చదివి వినిపిం చారు. గ్రామస్తులు కొందరు ఇండ్లు ఉన్న వారి పేర్లు వచ్చాయని తెలుపగా గ్రామ సభలో అభ్యం తరాలు స్వీకరించి పరిశీలించడం జరుగుతుందని అన్నారు.ఎలాంటి సాగు భూమి లేకుండా, 202324 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించా మన్నారు. జాబ్ కార్డ్ లేని ఉపాధి కూలీలు జాబ్ కార్డ్‌కు దరఖాస్తు చేసుకుంటే జాబ్ కార్డ్ అంద చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులు ఇందిరమ్మ ఆప్ ద్వారా సర్వే జరిపి జాబితా రూపొందించినట్లు తెలిపారు.ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. అభ్యం తరాలు గ్రామసభలో స్వీకరించి పరిశీలిం చడం జరుగుతుందని తెలిపారు.అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి,అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు.ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపో హలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు.గ్రామ సభలలో దరఖా స్తులు అందజేయవచ్చని,వచ్చిన ప్రతి దరఖా స్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజు, ఎంపీడీవో కృష్ణయ్య, ఎంపిఓ అనురాధ ఆర్ఐఅరుణ్‌కుమార్, సీనియర్ నాయకులు బండ సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య, సల్లరాజు,బోయరవి,రాము, మాజీ సర్పంచ్ చెన్నమ్మ వెంకటయ్య, మాజీ ఎంపీపీ భాగ్య కృష్ణయ్య, రాజేందర్‌రెడ్డి, కుమ్మరి నరసింహులు, ప్రతాప్ రెడ్డి,అధికారులు గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్, గ్రామసభకు హాజరైన ప్రజలు

# వచ్చే 50 సంవత్సరాల వరకు తాగునీటి ఏద్దడి ఉండదు

**మొదటి పేజీ తరువాయి భాగం..**

తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. రైతుల కోసం రూ. 2 లక్షల రుణమాఫీ, 200 యూనిట్‌ల వరకు ఉచితంగా విద్యుత్, రూ. 500 గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం, సబ్సిడీ వంటి పథకాల గురించి మంత్రి వివరించారు.నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలులోకి వచ్చిందని, గద్వాల్ పట్టణ ప్రజలకు నిరంతర మంచినీటి సరఫరా లక్ష్యంగా ఇది రూపుదిద్దుకుందన్నారు. గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ అమృత్ 2.0పథకం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నిర్వహిం చబడుతుందని,ఈ పథకం ద్వారా గద్వాల్ ప్రజలకు నాణ్యమైన మంచి నీటి సరఫరా కల్పించ బడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ బి. ఎం.సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్. కేశవులు, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పబ్లిక్ హెల్త్ ఈఈ. విజయ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ దశరథ్, కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి పథకానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి, ఎంపి, ఎమ్మెల్యే

# బాలల సంరక్షణ,హక్కులపై విద్యార్థులకు అవగాహన

**నారాయణపేట టౌన్, జనవరి 24 ప్రభాతవార్త :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలకు అనుగుణంగా శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నారాయణపేట వారి ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికలకు అవగాహన సదస్సును లీగల్ సర్వీసెస్ కార్యదర్శి విద్య నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. సదస్సు ఉద్దేశించి సీనియర్ సివిల్ జడ్జి విద్య నాయక్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ డిఫెన్స్ కౌన్సిల్ కె.లక్ష్మిపతిగౌడ్, నాగేశ్వరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 24న భారతదేశం జాతీయ బాలికా దినోత్సవం జరుపుతోంది. మన సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరిస్తూ సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై ఈ బాలికా దినోత్సవం రోజున అవగాహన కల్పిస్తారు. బాలురు, బాలికల మధ్య అసమానతలను దూరంచేసేలా విద్యార్థులో అవగాహన కలిగించేందుకు జరుపుతున్నదే ఈ ప్రత్యేక దినోత్సవం. కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తోంది అన్నారు. ఉచిత న్యాయ సహాయం టోల్ ఫ్రీ నెంబర్ 15100 గురించి న్యాయ సేవా సంస్థ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు సీనియర్ సివిల్ జడ్జి విద్య నాయక్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్, డిఫెన్స్ కౌన్సిల్ కె.లక్ష్మిపతి గౌడ్, నాగేశ్వరి, పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, పార లీగల్ వాలంటీర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ బాలికల చదువును ప్రోత్సహించాలి

**వనపర్తి టౌన్ జనవరి 24 ప్రభాతవార్త :** అమ్మాయిల చదువు దేశానికే వెలుగులాంటిదని, ప్రతి ఒక్కరు బాలికల చదువును ప్రోత్సహించాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ విజయ్ అన్నారు. శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మహిళ శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం వనపర్తి వారు బేటి బచావో బేటి పడావో పథకము దశాబ్దిపూర్తయిన సందర్భంగా జాతీయ బాలిక దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా జాతీయ బాలిక దినోత్సవం వేడుకను బలకిస్టాపూర్ కస్తూర్బా గాంధీ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి మెంబర్ విజయ్ మాట్లాడుతూ అమ్మాయిల చదువు ప్రతి ఇంటికి, దేశానికే వెలుగులాంటిదని ప్రతి ఒక్కరు కూడా బాలికలను ప్రోత్సహించాలని కోరారు. ప్రతి సంవత్సరం జనవరి 24న జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించబడుతుందని అన్నారు. సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాల పైన అవగాహన చేస్తూ అమ్మాయి విద్యలో అభివృద్ధి చెందినట్లయితే సామాజికంగా ఆర్థికంగా కూడా అభివృద్ధి చెందుతుందనీ తెలిపారు. దేశ భవిష్యత్తులో వారియొక్క పాత్ర చాలా అమూల్యమైనదని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ రాంబాబు, జిల్లా మహిళా సాధికారిక కేంద్రం నుండి జెండర్ స్పెషలిస్టులు, శ్రీవాణి, సలోమి, సఖి కేస్ వర్కర్ శ్రావణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలి

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి టౌన్ జనవరి 24 ప్రభాతవార్త :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జనవరి 26న ప్రభుత్వ పాలిటెక్నిక్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న గణతంత్ర వేడుకలను శుక్రవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, డి.ఎస్పీ వేంకటేశ్వర రావుతో కలిసి స్థల పరిశీలన చేశారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చే అతిథులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలకు కూర్చోడానికి సరైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.తాత్కాలిక వైద్య శిబిరం,తాగు నీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. వేదిక ఏర్పాటు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, స్వాతంత్ర్య సమర యోధులకు సన్మానం, పోలీస్ కవాతు, శకటాల ప్రదర్శన, జిల్లా అభివృద్ధి కార్యక్రమాల పై స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వంటి కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్,అదనపు కలెక్టర్ రెవెన్యూ జివెంకటేశ్వర్లు, డి.ఎస్.పివెంకటేశ్వరరావు, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, ఏఓ భాను ప్రకాష్, స్థానిక తహశీల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



పాలిటెక్నిక్ క్రీడా ప్రాంగణంలో అధికారులతో కలిసి స్థలం పరిశీలిస్తున్న కలెక్టర్

# మళ్లీ మళ్లీ దరఖాస్తులు ఇవ్వాలా..

■ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు

■ తప్పుడు ఇండ్ల జాబితా ప్రకటనపై విమర్శలు

**ధన్వాడ, జనవరి24 ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాల అమలు కోరుతూ ప్రభుత్వం ఇటీవల గ్రామ సభలను నిర్వహిస్తుంది. అయితే గ్రామ సభలో అధికారులపై ప్రజలు తిరగబడుతూ ఎన్నిసార్లు అన్ని దరఖాస్తులు ఇవ్వాలి మళ్లీ మళ్లీ దరఖాస్తులు ఇస్తున్నాం పథకాలు ఏవి అంటూ గ్రామ సభలను అధికారులను నిలదీస్తున్నారు. ధన్వాడ మండలంలో 20 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రతి గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో అధికారులను నిలదీస్తూ ప్రజలు వారిపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు ధన్వాడ మండలంలో గ్రామసభల నిర్వహణ ఏమాత్రం సజావుగా జరగలేదు ప్రభుత్వ పథకాలు ప్రకటన తప్ప ఇంతవరకు అమలు కావడం లేదని నిలదీశారు గ్రామ సభలో ఇండ్ల జాబితాకు సంబంధించి అధికారులు చదువుతున్న జాబితాపై ప్రజలు నేరుగానే విమర్శిస్తున్నారు. ఇండ్ల అర్హుల జాబితా పట్టుకొని ఇది ఇండ్ల మంజూరు జాబితా అని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. భూమిలేని వారందరికీ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.కేవలం ఉపాధి హామీలో పనిచేసే వారికే ఈ పథకం ఇస్తామని చెప్పి ఉంటే మేము గ్రామ సభకు వచ్చే వారమే కాదని ఆయన అధికారుల ముందు వాపోయారు. ఇలా ఏ గ్రామంలో చూసినా ప్రజల నుంచి నిరసననే వ్యక్తం అవుతుంది. ఇచ్చిన దరఖాస్తులు మళ్లీమళ్లీ ఇవ్వాలని చెప్పడం మళ్ళీ ఆ దరఖాస్తులను చెత్తబుట్టలో పడేసి జనాలను తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఈనెల 21 నుంచి 24 వరకు నిర్వహించినగ్రామసభలో ప్రజలు ఇండ్లకు రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా పథకానికి పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకున్నారు ఇండ్లు, రేషన్ కార్డు జాబితాలో మా పేరు లేవంటూ జనాలు అధికారులతో గొడవకు దిగుతున్నారు.ఏదేమైనప్పటికీ ధన్వాడ మండలంలో నిర్వహించిన గ్రామసభలుఏమాత్రం విజయవంతం కాలేదని ప్రజలు విమర్శిస్తున్నారు.మళ్లీమళ్లీ దరఖాస్తులు ఇవ్వడంపై ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల్లో ఆనాడు ఓట్ల కోసం వచ్చిన నాయకులు ఇప్పుడు ఎక్కడ పోయారని మాకు పథకాలు రాలేదని జనాలుసభలోనే ఆందోళన వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి. కొన్ని చోట్ల అయితే నాయకులు కూడా మొహాలు చాటేసే పరిస్థితి నెలకొంది. అర్హులైన వారికి ఇండ్లు, రేషన్ కార్డు రెండు రాలేదని ఆత్మీయ భరోసా పథకంలో మాకు అవకాశం ఎక్కడ ఉందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



గ్రామసభకు హాజరైన ప్రజలు

# అప్రమత్తతతోనే ప్రమాదాల నివారణ సాధ్యం

◆ ఆర్టీసీ అంటేనే ప్రయాణికులకు నమ్మకమైన సంస్థ

◆ ప్రమాద రహిత డిపోగా రూపొందించుకుందాం

◆ ఆర్డిఓ రామచంద్రనాయక్



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, జనవరి 24 ప్రభాతవార్త:** వాహనాలు నడిపే సమయంలో ఏకాగ్రతను కలిగి అప్రమత్తంగా వ్యవహరిస్తే ప్రమాదాలను నివారించేందుకు అవకాశం ఉంటుందని ఆర్డిఓ రామచంద్ర నాయక్, డిఎస్పీ నల్లపు లింగయ్య అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ నారాయణపేట డిపో ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సత్యనారాయణ చౌరస్తాలో పాఠశాల విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. అనంతరం స్థానిక డిపోలో డ్రైవర్స్ డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిఉత్తమ డ్రైవర్లను సన్మానించారు. ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో,డీఎస్పీలతో పాటు ఆర్టీవో మేఘా గాంధీ, సీఐ శివకుమార్, ఎస్సై వెంకటేశ్వర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ అంటేనే ప్రయాణికులకు ఎంతో నమ్మకమైన సంస్థని, వారి భద్రతపై డ్రైవర్,కండక్టర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. బస్సు నడిపేటప్పుడు తొందరపాటు లేకుండా సమయ స్ఫూర్తితో వ్యవహరించాలన్నారు. వేగనియంత్రణతో వాహనాన్ని నడిపించాలని, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి విధులకు హాజరుకారాదని సూచించారు. ప్రతి డ్రైవర్ నిద్రలేమితో బస్సులు నడపరాదని, డిపో నుంచి బయటికి వెళ్లే సమయంలో తప్పకుండా కండిషన్ చెక్ చేసుకోవాలన్నారు.అనంతరం డిపో మేనేజర్ లావణ్య మాట్లాడుతూగతంలోనూ అతి తక్కువ ప్రమాదాలు జరిగినప్ప టికీ, ఈఏడాది ప్రమాద రహితడిపోగా తీర్చిదిద్దు కుందామని పిలుపునిచ్చారు.డిపో ఆవరణలో మొక్కలు నాటి నీళ్ళు పోశారు.



**ఉత్తమ డ్రైవర్లకు సన్మానం :** నారాయణపేట, కోస్గి డిపోలలో అత్యధిక కాలం ప్రమాదాలు జరగకుండా వాహనం నడిపిన ఉత్తమ డ్రైవర్లను ఎంపిక చేసి సన్మానం చేశారు. బద్రి నాయక్ (28 ఏళ్లు), కృష్ణయ్య (27 ఏళ్లు), బాలనాగయ్య (25ఏళ్లు)లు విధుల్లో చేరినప్పటి నుంచి ఎలాంటి ప్రమాదాలు చేయకుండా బస్సులు నడపడంపై వారి కుటుంబ సభ్యులను పిలిచి అభినందించారు. అదేవిధంగా డ్రైవర్స్ డే ను పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలుగా నిలిచిన మసిర (మాడ్రన్ స్కూల్), శ్రీలేఖ (కృష్ణ గోకులంస్కూల్) శిరీష (శ్రీ హంసవాహిని స్కూల్), చిత్రలేఖనంలో శ్రీలత(నారాయణ స్కూల్), అశ్విని (ప్రభుత్వ గ్రౌండ్ స్కూల్) విద్యార్థులకు బహుమతులు అందించారు. అంతకుముందు డిసెంబర్ నెలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్, కండక్టర్లకు ప్రగతి చక్రం అవార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హత ఉన్న నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు

**చిన్నచింతకుంట, జనవరి 24 ప్రభాతవార్త:** అర్హత ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల పథకాలకు అర్హులను గుర్తించి వారికి ఈ ప్రభుత్వ పథకాలను అందించాలన్న ధ్యేయంతోనే గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.అధికారులు ఈ నాలుగు పథకాలకు అర్హత పొందిన పేర్లను గ్రామ సభలోని ప్రజల ముందు చదివి వినిపించారు.అర్హత ఉండి పేర్లు రానివారు మరల దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. గందరగోళంగా గ్రామసభలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నాలుగు పథకాలకు అర్హులను గుర్తించేందుకు నిర్వహిస్తున్న గ్రామసభలు గందరగోళంగా మారాయి. అర్హత ఉన్నా మా పేర్లు అర్హత జాబితాలో లేకపోవడంతో పలువురు అధికారులతో వాగ్వాదానికి దిగారు. మండలంలోని ఆయా గ్రామాలలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హత జాబితాను తప్పులు తడకగా ఉందని మూడో వార్డులో గత 20 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో ఉంటూ బీడీ కార్మికులుగా జీవనం కొనసాగిస్తున్న రామేశ్వరమ్మ, మమత వితంతువులు వీరికి సొంత ఇల్లు, స్థలము కూడా లేదని కానీ ఇందిరమ్మ ఇండ్ల అర్హత జాబితాలో పేర్లు లేకపోవడంపై అధికారులతో వాగ్వాదానికి దిగడంతో గ్రామసభ గందరగోళంగా మారింది.ప్రతిరోజు ఆయా గ్రామాలలో నిర్వహిస్తున్న గ్రామ సభలో ఏదో ఒక పథకంపై గ్రామస్తులు అధికారులతో వాగ్వివాదంతో గ్రామసభలు గందరగోళంగా మారుతున్నాయి.ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ నాలుగు పథకాలకు అర్హత ఉన్న నిజమైన వారిని గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని ప్రతిపక్షాలు, మండల ప్రజలు కోరుతున్నారు.



మండల కేంద్రంలో గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం



గందరగోళంగా గ్రామసభ

# క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

◆ డీఎస్పీ నల్లపు లింగయ్య

**నారాయణపేట టౌన్, జనవరి24 ప్రభాతవార్త:** క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని డీఎస్పీ నల్లపు లింగయ్య అన్నారు.ఏబీవీపీ నారాయణపేట ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిడోత్సవ్ కార్యక్రమంలో స్వామి వివేకానంద, సరస్వతి ,నేతాజీ సుభాష్ చిత్రపటాలకు పూలమాలవేసి పూజా కార్యక్రమం నిర్వహించి డీస్పీ లింగయ్య, డా.రాజేశ్వరరెడ్డి,ఏబీవీపీ విభాగ్ ప్రముక్ రామచందర్ కార్యక్రమం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా డీస్పీ లింగయ్య హాజరై మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని ఓడినవారు కృంగిపోరాదని మరింత పట్టుదలతో ప్రయత్నించి గెలుపొందాలని చెప్పారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో బాగారాణించి జాతీయస్థాయిలో ఆడాలని డీఎస్పీ తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని సూచించారు. విద్యార్థులు ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్ చేయరాదని 18 సంవత్సరాలు నిండిన తర్వాత డ్రైవింగ్ చేయాలని తెలిపారు. విద్యార్థులు చిన్నప్పటినుండి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం ఖేలో భారత్ క్రీడోత్సవం 2025 సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి డీస్పీ లింగయ్య , సిఐ ఎస్సై డా. రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. క్రీడల నిర్వహణ చేసిన పిఈటిలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేష్, ఏబీవీపీ సభ్యులు ఇంతియాజ్,చరణ్,వెంకటేష్,సతీశ్,ఓంకార,రేణుకా, నారాయణపేట సీఐ శివశంకర్, వెంకటేశ్వర్లు, ఎస్ఐ మరియు పట్టణ ప్రముఖులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.



బహుమతులు అందజేస్తున్న డీఎస్పీ

# రామలింగేశ్వర స్వామి ఆలయ మండపానికి విరాళం

**మూసాపేట్,జనవరి 24 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని రామస్వామి గుట్టపై ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో శివ స్వాముల దీక్ష మండప నిర్మాణానికి దాతలు రాంరెడ్డి రెండు లక్షల రూపాయలను విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం శుక్రవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వేముల గ్రామానికి చెందిన ఏడుదొడ్ల రాంరెడ్డి దంపతులను ఆలయ కమిటీ తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆస్కని నరేందర్ సాగర్, యుగంధర్ రెడ్డి, ఎద్దుల శ్రీనివాస్‌రెడ్డి, ఎద్దుల తిరుపతిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రాజేష్‌గౌడ్, గద్వాల తిరుపతిరెడ్డి, పల్లె జగన్, గద్వాల గోవింద్ రెడ్డి, అస్కాని నర్సింలు, కోట్ల రవికుమార్, ఆలూరు గోవర్ధన్ ,రవిచారి, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు పథకాలు

**నారాయణ పేట టౌన్, జనవరి 24 ప్రభాతవార్త:** దశాబ్ద కాలం పాటు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఏ ఒక్క నిరుపేద కుటుంబానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని మాజీ ఎంపీటీసీ మోనాపురం బస్వరాజ్ అన్నారు. ఓ ప్రకటనలో మాట్లాడుతూ ఇవాళ ప్రతిపక్ష నాయకులు గ్రామసభల్లో ప్రజలను రెచ్చగొడుతూ తప్పుదోవ పట్టిస్తూ ప్రజలను తమ వైపు మమేకం చేసుకోవాలని చూస్తున్నారనన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు కనీసం ఒక రేషన్ కార్డు ఇవ్వని పరిస్థితి ఏర్పడింది.ఇప్పుడు అధికారం కోల్పోయాక ప్రజల కష్టాల గురించి మాట్లాడడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రజలను రెచ్చగొట్టే విధంగా తమ ఆలోచనలను మానుకోవాలన్నారు. ఇప్పుడు ఉన్న అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని రెచ్చగొట్టే ప్రజా నాయకులను నమ్మవద్దన్నారు.

## రైతు భరోసాకు దరఖాస్తులు చేసుకోండి

**మద్దూర్, జనవరి 24 ప్రభాతవార్త:** ఇందిరమ్మ రైతు భరోసాకు దరఖాస్తులుచేసుకోని వారు జనవరి1,2025 వరకు పాసు బుక్కులు వచ్చినవారికి రైతుభరోసాకు దరఖాస్తులు చేసుకోవాలని వ్యవసాయ అధికారి శ్రావణ్ ఒక ప్రకటన తెలిపారు.

## పది సంవత్సరాలలో ప్రజలను నాశనం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం

**రాజాపూర్, జనవరి24 ప్రభాతవార్త:** గడిచిన పది సంవత్సరాలలో ప్రజలను నాశనం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం రాజాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గడచిన పది సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ ప్రజలను నాశనం చేసిందని మూడు ఎకరాల భూమి ఇస్తామని దళితులను డబల్ బెడ్ రూమ్స్ ఇస్తానని వివిధ రకాల పథకాలతో ప్రజలను మభ్యపెట్టి నట్టేట ముంచిందని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందజేసే సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేకపోతుందని బీఆర్ఎస్ పార్టీ పై ధ్వజమెత్తారు.ఈకార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ వనపర్తి రమణ, గ్రామ అధ్యక్షుడు గోనెల రమేష్, నరహరి, శ్రీధర్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నజీర్ బేగ్, ఇస్తారయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు తీగలు తెగిపడి కంది పంట దగ్ధం

**నవాబుపేట, జనవరి24 ప్రభాతవార్త :** కరెంటు తీగలు తెగిపడి కంది పంట ఎకరా 20 గుంటల కంది పంట మంటల్లో కాలి బూడిదయింది.మండల పరిధిలోని చౌడూరు గ్రామ మెట్టుగడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలోని కాట్రావత్ బాబు నాయక్ వ్యవసాయ పొలంలో విద్యుత్ తీగలు తెగి ఎకరా 20 గుంటల పంట నష్టము దాదాపు లక్ష రూపాయలుగా ఉండొచ్చని భావిస్తున్నారు. పొలంలో తిరుగుతున్న కుక్క కూడా మంటల్లో చిక్కుకొని ఒకచనిపోవడం జరిగింది.అది గమనించిన కాట్రావత్ బాబు నాయక్ ఆయన భార్య అక్కడనుండి పరుగులు తీసి బయట పడ్డారు. అధికారుల నిర్లక్ష్యమా అణామకుల దుశ్చర్యనా తెలియాల్సి ఉంది.

## రాజ్యాంగ ద్రోహులే ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నారు



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**నారాయణపేట టౌన్, జనవరి 24 ప్రభాతవార్త :** రాజ్యాంగ ద్రోహులే ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందునరేష్ మాదిగలు అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో వేల గొంతులు లక్షల డప్పుల సన్నాహక సమావేశం జరిగింది. ఇట్టి కార్య క్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు, నరేష్ మాదిగలు మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 సమానత్వాన్ని సూచిస్తుందని ఎస్సీలలో సమానత్వం సాధ్యం కావాలంటే ఎస్సీ వర్గీకరణ జరగాలని అన్నారు. గత డెబ్బై ఏళ్లుగా ఎస్సీలలో ఉమ్మడి రిజర్వేషన్ విధానం కొనసాగింపు వలన ఒక్క మాల కులమే విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు అందుకొని 58ఎస్సీ కులాలు తీవ్రంగా నష్టపోయి వెనకబడ్డారని అన్నారు. దీని వల్లనే ఎస్సీలలో అంతర్గతంగా అసమానతలు తలెత్తాయని అన్నారు. ఈ అసమానతలు తొలగిపోవాలంటే ఎస్సీ వర్గీకరణ అమలు చేయడమే సరైన మార్గమన్నారు. ఈ కార్యక్రమం'లో గొనిపాటి కళ్యాణ్,వెంకటయ్య, జీర్గల్ నగేష్, హనుమంతు,డి.రవి,అశోక్ మాదిగ, కృష్ణ మాదిగ, దామరగిద్ద ఆనందు మాదిగ,రాములు మాదిగ, గోపాల్ మాదిగ, మద్దూరు మండల అంబేద్కర్ సంఘ అధ్యక్షులు ప్రవీణ్ మాదిగ, వెంకటప్ప, రాములు, తిమప్ప, తిరుమలేష్, రంగప్ప, కృష్ణ బాలరాజ్, అనిల్ మాదిగ, కృష్ణకాంత్, రాజు, ఆనంద్, తిరుమలేష్ తదితరులు పాల్గిన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**నవాబుపేట,జనవరి 24 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చొరవతో తీగలపల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులు గ్రామ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా సిసి రోడ్డు కోసం ప్రజలు ఎదురుచూశారు. గ్రామంలోని బొడ్రాయి నుండి నితికోపుల ఆశన్న ఇంటి వరకు 120 మీటర్ల సిసి రోడ్డు శుక్రవారం ప్రారంభించారు. పది సంవత్సరాల నుండి టిఆర్ఎస్ నాయకులకు మొరపెట్టుకున్న కాలేని సీసీ రోడ్డు పనులు,ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చొరవతో సిసి రోడ్డు దాదాపు రూ.5లక్షల మంజూరు చేశారని గ్రామస్తులు తెలిపారు. అనిరుధ్‌రెడ్డికి గ్రామస్తులు నేతికొప్పులఆశన్న, ప్రజా ప్రతినిధులునెత్తికోపులరాఘవేందర్, నెత్తికోపుల వెంకటస్వామి, కుంటికృష్ణయ్య,అంబటి వెంకటయ్య,రాజు,పెద్ద మోని వెంకటేష్ రాజేష్, మాసయ్య, దొడ్డలి రామచంద్రయ్య పాల్గొన్నారు.



సిసి రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం